ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

శనివారం | 11-01- 2025 సంపుటి: 15 , సంచిక: 283, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే
## కఠిన చర్యలు
# తప్పవు

- కొందరు కలెక్టర్లు క్షేత్ర స్థాయికి వెళ్లడంలేదు..
- ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారు
- ఇష్టం లేకుంటే చెప్పండి.. వేరేచోటకు పోస్టింగ్
- ఈ నెల 26 నుంచి 4 ప్రతిష్ఠాత్మక పథకాలు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):** జిల్లాల కలెక్టర్ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లడంలేదని, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది మంచి పద్ధతి కాదని, వారు మారాలని, ఇక నుంచైనా క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం ఓ మధురానుభూతి అని చెప్పారు. "ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా" అని అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో ముఖ్యమంత్రి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేశారు. "గతంలో ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఒక జిల్లాకు వెళ్లాలన్నా, ఏదైనా తండాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లి రావాలన్నా కనీసం రెండు రోజుల సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమస్య లేదు.. ఏ జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లి రావాలన్నా రెండు, మూడు గంటల్లో తిరిగి వచ్చే అవకాశాలున్నాయి. కలెక్టర్లు అందరూ జిల్లాల్లో పర్యటనలు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి.

తరువాయి 2వ పేజీలో...

## టికెట్ల రేట్ల పెంపునకు
# ఎలా అనుమతిస్తారు?

- తెల్లవారు జామున 4 గంటలకు ప్రత్యేక ప్రదర్శనలు అవసరమా..?
- పునఃసమీక్షించాలంటూ హెూంశాఖ ముఖ్య కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు
- ఇకనైనా సర్కారు కళ్లు తెరవాలంటూ వ్యాఖ్య
- రాత్రి 12 గంటల తర్వాత సినిమాలు, పబ్బులు ఎందుకని నిలదీత
- పౌరుల జీవించే హక్కును కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం



**హైదరాబాద్, జనవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):** సినిమా బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు, టికెట్ల రేట్ల పెంపు అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. గేమ్ చేంజర్ సినిమాకు తెల్లవారుజామున 4 గంటలకు స్పెషల్ షోతోపాటు అదనపు షోలు వేయడానికి, టికెట్ల రేట్లు పెంచుకోవడానికి అనుమతినిస్తూ హెూంశాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన మెమోను పునఃసమీక్షించి మళ్లీ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పుష్ప-2 సినిమా తొక్కిసలాట నేపథ్యంలో బెనిఫిట్ షోలకు అనుమతివ్వబోమని చెప్పి స్పెషల్ షో పేరిట అనుమతివ్వడాన్ని తప్పుబట్టింది. అలాగే ఏ నియమ నిబంధనల ఆధారంగా టికెట్ రేట్లు పెంచారని నిలదీసింది. తాము ఇచ్చే ఆదేశాలతో ప్రభుత్వం కళ్లు తెరవాలని వ్యాఖ్యానించింది. అసలు రాత్రి 12 గంటల తర్వాత సినిమాలను, పబ్బులను నిషేధించాలని.. 16 ఏళ్ల లోపు పిల్లలు సినిమాలకు అనుమతించకుండా రూల్స్ తేవాలని పేర్కొంది. బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వమని పేర్కొంటూనే గేమ్ చేంజర్ సినిమాకు అదనపు షోల ప్రదర్శనకు, టికెట్ల రేట్ల పెంపునకు అనుమతినిస్తూ హెూంశాఖ ముఖ్య కార్యదర్శి మెమో జారీచేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.

**చట్ట విరుద్ధంగా మెమో ఇచ్చారు..**

సినిమాటోగ్రఫీ చట్టం, జీవో 120 రూల్స్‌కు విరుద్ధంగా తెల్లవారుజామున 4 గంటల షోకు అనుమతించడం చెల్లదని పిటిషనర్ల తరఫున న్యాయవాదులు

తరువాయి 2వ పేజీలో...

# ఉన్నతాధికారులు చెప్పినట్టు చేశా !

- ఏసీబీ ఎదుట హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్‌రెడ్డి
- ఫార్ములా-ఈ కేసులో ఆరున్నర గంటల పాటు విచారణ



**హైదరాబాద్, జనవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):** ఫార్ములా-ఈ కారు రేసు కేసుకు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి శుక్రవారం ఏసీబీ విచారణకు హాజరయ్యారు. సుమారు ఆరున్నర గంటల పాటు సాగిన విచారణలో ఏసీబీ అధికారులు ఆయన్ను వివిధ అంశాలపై ప్రశ్నించారు. హెచ్ఎండీఏ నుంచి విదేశీ కంపెనీ అయిన ఎఫ్ఈఓకు రెండు ఇన్వాయిసలకు గాను రూ.45,71,60,625 ఎందుకు చెల్లించారు? ఆ సమయంలో పన్ను మినహయింపు ఇవ్వడం వల్ల రూ.8,06,75,404 అదనపు భారం పడినప్పటికీ ప్రొసీడింగ్ ఆర్డర్ ఎందుకు ఇచ్చారు? ఎఫ్ఈఓకు బ్రిటన్ పౌండ్ల రూపంలో డబ్బు చెల్లించడానికి మీకు అధికారం ఉందా? ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్‌కు రూ.1,10,51,014 ఎందుకు చెల్లించారు ? మీ వల్ల హెచ్ఎండీఏ జనరల్ ఖాతాలో రూ.54,88,87,043 దుర్వినియోగం అయ్యాయి కదా? హెచ్ఎండీఏ నిధుల నుంచి రూ.10కోట్లు కన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలి కదా.. నిబంధనలు ఎందుకు ఉల్లంఘించారు? సీనియర్ అధికారి అయిన మీకు నిబంధనలు తెలియవా? అంటూ ఏసీబీ అధికారులు బీఎల్ఎన్ రెడ్డిని ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే, తాను ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వా లంటే తన ఉన్నతాధికారి, హెచ్ఎండీఏ చైర్మన్ అనుమతి కావాలని.. చైర్మన్ అనుమతించినందునే ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చానని బీఎల్ఎన్ రెడ్డి బదులు చెప్పినట్టు సమాచారం. నాటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్ కుమార్ ఆదేశాల ప్రకారమే తాను వ్యవహరించానని, తన తప్పేమీ లేదని, లిఖిత పూర్వక ఆదేశాలు ఉన్నాయని చెప్పినట్టు తెలిసింది. ఆదేశాలను అమలు చేసే అధికారాలే తప్ప తనకు నిర్ణయాధికారం లేదని వివరించినట్టు సమాచారం. నిబంధనల ఉల్లంఘనలపై మీరు అభ్యంతరం వ్యక్తం చేయలేదా ? అని ప్రశ్నించగా.. న్యాయపరమైన సమస్యలు వస్తాయని చెప్పానని బీఎల్ఎన్ రెడ్డి బదులిచ్చారని తెలిసింది. అయినా, మంత్రి నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం తప్ప తన స్థాయిలో వారు ఏం చేయగలరని అన్నారు. అంతా నాటి మంత్రి ఆదేశాల ప్రకారమే జరిగిందని ఆయన చెప్పారని తెలిసింది.

**ముగిసిన తొలి దశ విచారణ !**

బీఎల్ఎన్ రెడ్డి విచారణతో ఫార్ములా- ఈ కారు రేసులో తొలి దశ విచారణ ముగిసినట్టు అయింది. దీంతో ఫిర్యాదుదారుడు దాన కిషోర్, నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్ కుమార్, నాటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణలో చెప్పిన అంశాలను ఏసీబీ అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత నిందితులను మరోసారి విచారణకు పిలవాలా ? వద్దా ? అనే అంశంపై ఏసీబీ నిర్ణయం తీసుకోనుంది.

## ఫార్ములా-ఈ రేసు కేసులో
# చర్యలు లేవేం?



- 700 కోట్ల లాభం ఎలా వచ్చిందో చెప్పాలి..
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సంజయ్

**కరీంనగర్, జనవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నది హంగామా వ్యవహారమేనన్నారు. శుక్రవారం కరీంనగర్ రైల్వేస్టేషన్ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో సంజయ్ మాట్లాడారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా కోట్ల రూపాయలు విడుదల చేసినప్పటికీ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు చేపట్టడం లేదని నిలదీశారు. రూ.700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలాడుతున్నారని, ఆ లాభం ఎలా వచ్చిందో, ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్‌అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక అంతర్యమేంటని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నందువల్లనే రేవంత్‌రెడ్డి... కేటీఆర్‌ను ఏం చేయలేకపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు, కేసీఆర్ కుటుంబ అవినీతిపై రాజీలేని పోరు కొనసాగిస్తామన్నారు. ఫార్ములా-ఈ రేస్ స్కాంలో కేటీఆర్ తీరుపై బండి సంజయ్ ధ్వజమెత్తారు. క్యాబినెట్ అనుమతులు లేకుండా సర్కారు సొమ్మును అప్పనంగా విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదన్నారు. విచారణ పేరుతో అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారంటే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. కేసీఆర్‌తో రేవంత్‌రెడ్డి లోపాయికారి ఒప్పందం చేసుకున్నట్లు అనుమానం ఉందన్నారు. చిట్టినాయుడు అంటూ బూతులు తిడుతున్నా రేవంత్ చర్యలు ఎందుకు చేపట్టడం లేదన్నారు. కేటీఆర్ జైలుకు వెళ్తే బీఆర్ఎస్ నేతలు గొడవ చేయడానికి ఆయనేమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది ఫాంహౌస్ కేసులో డ్రగ్స్‌తో దొరికినా హడావుడి చేసి చివరకు వ్యవహారాన్ని నీరు గార్చారన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ నుంచి వచ్చినోడేనని.. స్కామ్‌లు తెరమీదకు రాగానే ఢిల్లీకి వెళ్లి కప్పం కట్టి వస్తున్నాడన్నారు.



## రైతులు లాభసాటి పంటలను
# సాగు చేయాలి

- రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత
- సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన
- కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జనవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):** రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండ లంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు.

బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు నిర్మాణ పనుల కు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ ప్రాంతం లో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి

తరువాయి 2వ పేజీలో...

# చేనేతకు అభయహస్తం!

- నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాల అమలు
- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్, జనవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):** చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పథకాన్ని ప్రకటించింది. నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా పేరుతో మూడు రకాల పథకాలను అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు నిధులు కేటాయిస్తూ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ శుక్రవారం జీవో 3ను జారీ చేశారు. ఈ ఏడాది తెలంగాణ నేతన్న పొదుపు పథకానికి రూ.15 కోట్లు, చేనేత, పవర్‌లూమ్ కార్మికుల బకాయిలకు రూ.15 కోట్లు, నేతన్న భద్రతలో భాగంగా నేతన్న బీమా పథకానికి రూ.5.25 కోట్లు, నేతన్నకు భరోసా పథకానికి రూ.31 కోట్లు, వేతన ప్రోత్సాహకాలకు రూ.31 కోట్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ నేతన్న పొదుపు పథకం కింద చేనేత, పవర్‌లూమ్, అనుబంధ కార్మికులు వేతనాల నుంచి నెలవారీగా 8శాతం వాటాధనం జమ చేస్తారు. దీని గరిష్ఠ పరిమితి రూ.1,200. ఇందుకు ప్రభుత్వం 16శాతం అందిస్తుంది. తెలంగాణ నేతన్న భద్రత పథకంలో నమోదైన కార్మికుడు ఏ కారణంగానైనా మృతిచెందినా రూ.5 లక్షలు అతని నామినీకి అందుతుంది. ఈ పథకంలో 65 ఏళ్ల గరిష్ఠ వయో పరిమితిని ఎత్తివేశారు. 59 ఏళ్లు దాటిన వారికి ఇది వర్తిస్తుంది. ఈ పథకం అమలుకు ఏడాదికి బడ్జెట్ అంచనా వ్యయం రూ.9కోట్లు. తెలంగాణ నేతన్న భరోసా పథకం.. జియో ట్యాగ్ అయిన మగ్గాల నుంచి నిర్దిష్ట ఉత్పత్తి ప్రమాణాల ఆధారంగా చేనేత కార్మికులకు ఏడాదికి గరిష్ఠంగా రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6 వేల వేతన సహాయం అందిస్తారు. ఈ పథకం అమలుకు వార్షిక బడ్జెట్ అంచనా రూ.44 కోట్లు. ఇక తెలంగాణకు ప్రత్యేక చేనేత మార్క్ లేబుల్ రూపొందించారు. ఈ లేబుల్ ఉన్న వస్త్రాలకు ప్రోత్సాహం అందించనున్నారు. తెలంగాణ హ్యాండ్లూమ్ మార్క్ లేబుళ్లకు వార్షిక బడ్జెట్ రూ.4 కోట్లు కేటాయించారు.

రాష్ట్రంలోని చేనేత, మరమగ్గాల కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నట్లు చేనేత-జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు ఆమోదముద్ర వేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రూ.115 కోట్లతో తెలంగాణ నేతన్న పొదుపు, రూ.9 కోట్లతో తెలంగాణ నేతన్న భద్రత, రూ.44 కోట్లతో తెలంగాణ నేతన్న భరోసాను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే చేనేత రంగానికి రూ.874 కోట్లు విడుదల చేశామని, ఇందులో గత ప్రభుత్వం బకాయిపెట్టిన రూ.465 కోట్లు ఉన్నాయన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే
# కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మహిళా ఐఏఎసలతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేసి.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. వారి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

**26 నుంచి ఆ నాలుగు పథకాలు..**

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినందున.. ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యం ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళు వంటి నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కలెక్టర్లు ఈ నెల 15లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన సన్నాహకాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 26 తర్వాత తాను జిల్లాలో పర్యటిస్తానన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. ఈ నెల 26న ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలను నిర్వహించాలని అన్నారు. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామ సభల్లోనే వెల్లడించాలన్నారు.

**అలాంటి పొరపాటు జరగొద్దు..** గతంలో రైతుబంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని సీఎం రేవంత్ అన్నారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాలని అన్నారు. ప్రతి జిల్లాకు, మండలానికి ఓ నోడల్ అధికారిని నియమించాలని, అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, వ్యవసాయానికి అక్కరకురాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలని అన్నారు. రియల్ ఎస్టేట్ భూములు, లే-అవుట్ భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే-అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్‌లతో పాటు అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి వీటిని ధ్రువీకరించుకుని, వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావొద్దని, పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.

**20 రోజులు ఉపాధి పనులు చేస్తేనే..**

భూమి లేని నిరుపేద, ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఇక కొత్త రేషన్ కార్డులను.. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే జారీ చేస్తామన్నారు. ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 'వన్ రేషన్- వన్ స్టేట్' విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్లకు అరు?లైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు. సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

# టికెట్ల రేట్ల పెంపునకు ఎలా అనుమతిస్తారు?

మొదటి పేజీ తరువాయి...

మామిండ్ల మహేశ్, శ్రీనివాసరెడ్డి తదితరులు కోర్టు దృష్టికి తెచ్చారు. లైసెన్సింగ్ అథారిటీ కేవలం జిల్లా కలెక్టర్‌లకు, పోలీసు కమిషనర్‌లకుమాత్రమేఉంటుందని..అందుకు విరుద్ధంగా అధికార పరిధి కాకపోయినా హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమోజారీ చేశారని.. సదరు మెమోను కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. పుష్ప -2 సినిమా తొక్కిసలాట తర్వాత స్వయంగా సీఎం అసెంబ్లీ వేదికగా బెనిఫిట్ షోలకు అనుమతి వ్వబోమన్నారని చెప్పారు. అందుకు విరుద్ధంగా బెనిఫిట్ షో అని కాకుండా స్పెషల్ షో పేరిట తెల్లవారుజామున 4 గంటలకు అనుమతిచ్చారన్నారు. అసెంబ్లీ వేదికగా శాసన వ్యవస్థ జారీ చేసిన ఆదేశాలు కార్యనిర్వాహక వ్యవస్థకు తెలియకపోవడమేంటని.. హోంశాఖ ముఖ్య కార్యదర్శికి అసెంబ్లీలో చర్చల వివరాలు తెలియవా? అని ప్రశ్నించారు. రెండు వ్యవస్థల మధ్య ఉన్న ఈ దూరాన్ని హైకోర్టు సవరించాలని కోరారు. ప్రభుత్వ వైఖరికి విరుద్ధంగా మెమో జారీ అయిందన్నారు.

**మళ్లీ ఇలాంటి నిర్ణయమా..?**

వాదనలు నమోదు చేసుకున్న అనంతరం కోర్టు స్పందిస్తూ.. 'హోంశాఖ ముఖ్య కార్యదర్శి నిర్ణయం తీసుకునే ముందు ప్రజాప్రయోజనం, భద్రత, ప్రజారోగ్యం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకోవాల్సింది. తెల్లవారుజామున 4 గంటలకు సినిమా ప్రదర్శన అవసరం ఏముంది? బెనిఫిట్ షోలకు అనుమతి లేదని పేర్కొంటూనే మళ్లీ స్పెషల్ షోలకు అనుమతివ్వడం ద్వారా బెనిఫిట్ షో వద్దన్న నిర్ణయంపై వెనక్కి మళ్లారు. పుష్ప-2 తొక్కిసలాట తర్వాత ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకున్నారు. అర్ధరాత్రి తల్లిదండ్రులతో పాటు సినిమాలకు వెళ్లే పిల్లల పరిస్థితి ఏంటి? రాత్రి 12 గంటల తర్వాత థియేటర్లు, పబ్బులు మూయించాలి. భవిష్యత్తులో నిర్మాతలు పెట్టిన ఖర్చంతా రికవరీ చేయడానికి 24 గంటలు నిర్విరామంగా సినిమా ప్రదర్శించాలని అడుగుతారు.. అలా అనుమతిస్తారా?' అని ప్రభుత్వాన్ని నిలదీసింది. రాజ్యాంగం ప్రసాదించిన పౌరుల జీవించే హక్కును కాపాడటానికి ఎంతదూరం వరకైనా ఆదేశాలు జారీ చేస్తామని వ్యాఖ్యానించింది. ప్రజాప్రయోజనం, భద్రత, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని.. భవిష్యత్తులో తెల్లవారు జామున స్పెషల్ షోలకు అనుమతివ్వరాదని తేల్చి చెప్పింది. పుష్ప-2 సినిమా టికెట్ రేట్ల పెంపును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌తో కలిపి ఈ పిటిషన్లను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

# రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సొసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు. రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు. అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై వరాల జల్లు

## అధికారికంగా కొమురం భీం జయంతి.. వర్ధంతి

- ఆదివాసీలపై పెట్టిన ఉద్యమ కేసులు ఎత్తివేస్తాం...
- ఆదివాసీ విద్యార్థులకు వంద శాతం ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు
- ప్రతి నాలుగు నెలలకోసారి నాయకులతో సమావేశం
- ఆదివాసీ సంఘాలు, నాయకులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోండీ భాషలో బోధనపై సమగ్ర నివేదికకు ఆదేశం
- సాగుకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు



హైదరాబాద్: ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. ఆదివాసీ యోధుడు కొమురం భీం జయంతి.. వర్ధంతిని అధికారికంగా (స్టేట్ ఫంక్షన్‌గా) నిర్వహిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వుల జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్రాంతాల్లో రవాణా, సాగు, తాగునీటి సరఫరా, తమపై నమోదైన, నమోదవుతున్న కేసులు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సమస్యలను ఆదివాసీ నాయకులు ముఖ్యమంత్రికి సోదాహరణంగా వివరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు లేవనెత్తిన పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మరికొన్నింటి పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది తొలి సమావేశం మాత్రమేనని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సమావేశమవుదామని ఆదివాసీ నాయకులకు సీఎం తెలిపారు. ఏడాదికి మూడు సార్లు జరిగే సమావేశాల్లో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, రాబోయే కాలంలో పరిష్కరించుకోవాల్సిన అంశాలపై చర్చిస్తామని ఆదివాసీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయమిచ్చారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని... ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళనలకు దిగవద్దని సీఎం సూచించారు. ఆందోళనల ఫలితంగా యువకులపై కేసులు నమోదయితే భవిష్యత్‌లో అవి వారి ఉద్యోగ అవకాశాలకు గండిపెడతాయని సీఎం తెలిపారు. ఆదివాసీలపై ఉద్యమాల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని.. ఈవిషయంలో అవసరమైతే శాసనసభలో చర్చపెట్టి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తాను పీసీసీ అధ్యక్షునిగా అయిన తర్వాత తొలి సమావేశం ఇంద్రవెల్లిలోనే పెట్టానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ నాయకులకు గుర్తు చేశారు. నాటి సమావేశంలో తన దృష్టికి వచ్చిన ఇంద్రవెల్లి అమరుల స్మృతివనం ఏర్పాటు, అమరుల కుటుంబాలకు ఇళ్ల మంజూరు వంటి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశామని సీఎం తెలిపారు.

**ఆదివాసీ విద్యార్థులకు ప్రత్యేక స్టడీ సర్కిల్...** ఆదివాసీ విద్యార్థుల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్‌కు అవసరమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆదివాసీ విద్యార్థులందరికీ ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దరఖాస్తుల వివరాలను వెంటనే మంత్రి సీతక్కకు అందజేయాలని సీఎం ఆదివాసీ నాయకులకు సూచించారు. విద్యార్థులకు గోండీ భాషలో ప్రాథమిక విద్యను బోధించడానికి అవసరమైన ప్రణాళికపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉట్నూరు, భద్రాచలంలోని ట్రైబల్ బీఈడీ కళాశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ విద్యార్థులకు స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, వారికి వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. ఏజెన్సీలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నామని, వాటిలో ఆదివాసీ విద్యార్థులు చేరేలా ఆదివాసీపెద్దలు,విద్యావంతులుప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**ఆర్థికాభివృద్ధిపై దృష్టి పెడతాం....**

ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల కోటా కింద ఇచ్చే ఇళ్లతో సంబంధం లేకుండా ఆదివాసులకు సీఎం కోటా కింద ప్రత్యేకంగా ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఈ ఇళ్లు ఇచ్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. నాన్ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు ఇళ్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆదివాసీ రైతులకు ఉచితంగా సోలార్ మోటార్లు (వంద శాతం రాయితీ) అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిర జలప్రభ కింద ఉచితంగా బోర్లు వేసే అంశంపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం అధికారులకు సూచించారు. ఉచితంగా సోలార్ పంపుసెట్లతో పాటు ఇళ్లకు సోలార్ ద్వారా విద్యుత్ అందించేందుకు ప్రయత్నిస్తామని సీఎం చెప్పారు. ఆదివాసీ గూడేల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని... ఇందుకోసం ఐటీడీఏల పరిధిలో వెంటనే స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కేస్లాపూర్ జాతరకు నిధులు..** కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివాసీలకు ఎంతో కీలకమైన రాయి సెంటర్లకు భవనాల నిర్మాణం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాయి సెంటర్ల నిర్మాణం, అందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఎన్ని భవనాలు అవసరమనే దానిపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆయా భవనాలు ఎలా ఉండాలనే దానిపై పంచాయతీరాజ్ శాఖ నుంచి నమూనాలు తయారు చేయించాలని మంత్రి సీతక్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

**20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన - కొత్తగూడెంలోని పలు ప్రాంతాలలో పర్యటన - బృందం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు**
**విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు- మారనున్న జిల్లా రూపురేఖలు- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 10

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తథ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

**20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు.

వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

**సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు...**

విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.



గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, జనవరి 11, 2025




## కేరళ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



రుద్రంగి, జనవరి 10, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు , ఉపాధ్యాయులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, భోగి మంటలు వేసి, నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లతికా, కరాస్పాండెంట్ బాబు నంబీయర్ లు తెలిపారు. ఈ సందర్భముగా హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పిండి వంటల తయారీ, వ్యవసాయ పనులు బొమ్మల కొలువులతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈనెల 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఉండటంతో ముందస్తుగా పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. మన పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సంక్రాంతి వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుల్లకోట లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

### - లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో

ఎండపల్లి, జనవరి 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం స్వగ్రామంలో సమాజ హిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం ఎండపల్లి తహసిల్దార్ కదార్ల రవికాంత్ అన్నారు శుక్రవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యం లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం గుల్లకోట గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎండపల్లి తహసిల్దార్ కదార్ల రమాకాంత్ మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామంలో ఎవరు అంధత్వంతో బాధపడకూడదని ఈ శిబిరం నిర్వహించడం చాలా అభినందనీయమని మొదటినుండే ఈ సానా కుటుంబ సభ్యులు గ్రామానికి ఎన్నో సేవలు వెలకట్టలేని సేవలు చేశారని వారి సేవలు మరువలేనివని అలాగే సదాశయ ఫౌండేషన్ నేత్రఅవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమమని ప్రతి ఒక్కరూ బ్రతికుండగా నేత్రాలు కాపాడుకొని మరణానంతరం నేత్రదానం చేసి ఇక్కడి నుండి నలుగురికి చూపునివ్వడం కన్నా గొప్ప పని ఏమీ లేదని కొనియాడారు సానా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామస్తులను తామే ఉచితంగా బస్సు ఏర్పాటు చేసి తీసుకొని వెళ్లి కరీంనగర్ లో వారికి సర్జరీ చేయించి మళ్లీ తీసుకొని వచ్చి ఈ గ్రామంలోని వారి ఇంటి వద్ద దిగబెడదామని చెప్పాడు ఈ ఉచిత నేత్ర వైద్య చికిత్స విబిరానికి వచ్చినవారు 105 మంది హాజరు కాగా అందు లో 30 మందిని పంపించడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశివ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి ఉత్తమ ఉపాధ్యాయ రాజిరెడ్డి సానా జయాకర్ సానా మారుతి సింహాచలం జగన్ ముదిగంటి రమణారెడ్డి మహిపాల్ రెడ్డి భూసారపు రమేష్ కలువల గంగాధర్ రావు టెక్నీషియన్ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొని సానా కుటుంబాన్ని కొనియాడారు కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ బస్సులో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరానికి 30 మందిని పంపించినట్లు నల్లవెల్లి శంకర్ తెలిపారు.





## మార్కెట్ కమిటి తొలి సమావేశం



రుద్రంగి, జనవరి 10, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి వ్యవసాయ మర్కెట్ నూతన కమిటిని నియమించిన అనంతరం మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి ఆద్వర్యంలో శుక్రవారం తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ ఎండీఏ ప్రకాశ్, కార్యదర్శి సత్యనారయణ, కమిటి డైరెక్టర్లు హాజరై పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేసారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. నూతన కమిటిని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా..

### - జాగ్రత్త.. పోలీస్ సూచనలు పాటించండి
### - స్వీయ రక్షణకు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది
### - రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ హెచ్చరిక

గోదావరిఖని, జనవరి 10 : (ప్రజా కలం ప్రతినిధి)

సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

**ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:**

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తనతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది అని సీపీ తెలిపారు.



## పేకాట రాయుల అరెస్ట్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 10 ( ప్రజా కలం) మండలంలోని కోణారావుపేట గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజుల నుండి పేకాట స్థావరం ఏర్పరచుకొని కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని చుట్టుముట్టి పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులను పట్టుకున్నట్లు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం ముష్కర కిషోర్ గత కొంతకాలంగా ఇతర ప్రాంతాల నుండి పేకాట కొందరిని రప్పించి వారి నుండి డబ్బులు తీసుకొని పేకాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాడిలో 12 మందిని అదుపులోనికి తీసుకొని అట్టి పేకాట ఆడుతున్న స్థలంలో సుమారు 65 వేల ఐదు వందల రూపాయలు, వారి వద్ద నుండి 9 బైకులను, పదకొండు మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకొని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద స్వాధీన పరుచుకున్న డబ్బులను బైకులను మొబైల్ ఫోన్లను కోర్టులో డిపాజిట్ చేసినట్లు పేర్కొన్నారు. పుష్కర కిషోర్, తోడేటి చంద్రశేఖర్, లక్ష్మీ నరసయ్య, ముస్కర సంతోశ్, పెద్ద బోయిన శ్రీనివాస్, కందరి నరేష్ రెడ్డి,ఎండి రఫీ దిన్,గోపిడి కృష్ణారెడ్డి, తిరుపతి, మార వెంకట్ రెడ్డి, కనుమల్ల లింగమూర్తి, సుగుణాకర్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, రాయికల్ గ్రామాలకు చెందినవారిని ఆర్గనైజర్ గా పుష్కర కిషోర్, పెద్ద బోయిన శ్రీనివాస్ కలిసి ఫోన్ల ద్వారా పిలిపించుకొని పేకాట నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాగా సర్కిల్ పదే పరిధిలో ఎవరైనా పేకాట నిర్వహిస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు



## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



రుద్రంగి, జనవరి 10, (ప్రజాకలం ప్రతినిధి) ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింద. ఉదయం నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. గర్భగుడిలోకి వెళ్లకుండా ఆలయ ఉత్తర ద్వారం నుండి స్వామి వారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం నుండి స్వామి వారిని దర్శించుకొవడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య లు స్వామి వారిని దర్శిమచుకొని ప్రత్యేక పూజలు చేసారు. భక్తులందరిపై ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్టు వారు తెలిపారు.

## ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 10 (ప్రజా కలం) ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి వారి ఆధ్వర్యంలో మెట్ పల్లి డివిజన్ ఎరుకల హక్కుల పోరాట సమితి కమిటీ ఏర్పాటు చేశారు.నూతన అధ్యక్షుడిని కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు అంగడి ధనుంజయ్,ముఖ్య సలహాదారులుగా అంగడి పురుషోత్తం,గౌరవ అధ్యక్షులు అంగడి పెద్ద పోశయ్య,ఉపాధ్యక్షులు లోకినీ కిష్టయ్య ,అంగడి జంపయ్య లోకినీ మహేశ్,ప్రధాన కార్యదర్శిగా కండ్లి లక్ష్మణ్,సహాయ కార్యదర్శి లోకిని రవీందర్, కోశాధికారి పాలకుర్తి లింగయ్య, ప్రచార కార్యదర్శి లోకినీ సునీత్ కమిటీ సభ్యులు దశరథం, ప్రసాద్, గంగారాం, కుమార్, రవీందర్, గంగ పోచయ్య, భూమయ్య, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని ఎన్నికల కమిటీ సభ్యులుగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజిలి శ్రీనివాస్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.అనంతరం తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు .

# గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు..

### - రామగుండం గురుకుల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధవి

గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి )రాష్ట్రంలోని గురుకుల కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకొని ఎంట్రెన్స్ టెస్ట్‌లు రాయాలనిహా రామగుండం గురుకుల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధవి, పేరంట్స్ కమిటీ చెర్మన్ కాంపల్లి సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ విభాగాల్లో గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశాలు, టిజిఎస్‌డబ్ల్యూఆర్ఐఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఇఓలలో 9వ తరగతి ప్రవేశాలు, టిజిఎస్‌డబ్ల్యూఆర్ ఇఐఎస్ ఖమ్మం పరిగి ఎస్ఇఓలలో 8వ తరగతి ప్రవేశాలు, టిజిఎస్‌డబ్ల్యూఆర్ ఇఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు.

ఫిబ్రవరి 1వ తేదీ వరకు దరఖాస్తునకు చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అప్లై చేసుకునే విద్యార్థులు కులం సర్టిఫికేట్ నెంబర్, ఆదాయం సర్టిఫికేట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికేట్, ఫొటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎవరి సౌకర్యానికి అనుగుణంగా వారు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని గురుకులాల్లో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహార పదార్థాలు, అన్ని రకాల మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, పిల్లలకు చక్కటి వసతులు ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, సీతక్కకు, గురుకుల సౌకర్యాల కోసం కృషి చేస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణకు, గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణికి, శాసన సభ్యులు మక్కాన్‌సింగ్‌కు, కవ్వంపల్లి సత్యనారాయణకు, విజయ రమణా రావుకు, గడ్డం వివేక్‌కు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, గడ్డం వినోద్‌కు, సత్యంకు, అభివృద్ధికి కృషి చేస్తున్న శాసన సభ్యులందరికీ, ప్రజాప్రతినిధులకు, గురుకులాల అధికారులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరునా రామగుండం గురుకుల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని ప్రజలందరికీ చేరేలా చేసి గురుకులాల్లో దరఖాస్తు చేసుకోవడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని, ప్రజలందరికీ సమాచారం చేరేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ తేజశ్విని, జెవిపి రజిత, ఉపాధ్యాయులు పావని, రజిత, ఇందిరా, శ్రీదేవి, స్వప్న, సుమలత, ఉపాధ్యాయ బృందంతోపాటు పేరంట్స్ పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

ఎండపల్లి, జనవరి 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికి చెందిన ఎం. వంశీ, జి.విష్ణువర్ధన్ అక్టోబర్ 03 నుండి 5వ తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 10 నుండి 14 తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం జరిగిందని సీనియర్ క్రీడాకారులు జైనపురం సాయికుమార్ తెలిపారు వీరి ఎంపిక పట్ల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు మాజీ సైనికులు మూడుగంటి అనంతరెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ వెంకట రమణారెడ్డి ఓజ్జల మహేష్ ఫిలిం డైరెక్టర్ సాన యాది రెడ్డి ఎస్ సి జి ఎఫ్ సెక్రటరీ లక్ష్మిరం నాయక్ సీనియర్ క్రీడాకారులు బాస మహేష్, మౌనిక, సన, అక్షయ జీవన్ గాయత్రి, మరియు ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు వీరి ఎంపిక పట్ల అభినందనలు తెలిపారు.



## వివేకానంద జయంతి వారోత్సవాల సందర్భంగా అనాధ పిల్లలకు అన్నదానం పండ్లు పంపిణీ

ఎండపల్లి, జనవరి 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) వివేకానంద జయంతి వారోత్సవాల సంద ర్భంగా వివేకానంద యూత్ అసోసి యేషన్ ఎండపల్లి సభ్యులు జగిత్యాల జిల్లా కేంద్రం లోని శ్రీ వాల్మీకి ఆవాసము-సేవా భారతి అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లలకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు ఈ అన్నదాన కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు నగేష్ ఉపాధ్యక్షులు తిరుపతి ప్రధానకార్యదర్శి ప్రశాంత్ సంయుక్త కార్యదర్శి సుధీర్ ప్రచార కార్యదర్శి రాజేందర్ సభ్యులు కిరణ్ రవి సతీష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరుస రైతుల ఆందోళనల వెనుక రాజకీయమా..

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు 70 ఏళ్ల జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దు లోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్లుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసిందిఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది. ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే. అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం. రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఎన్‌పీఎఫ్‌ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. ఏది ఏమైనా ఈ పాలసీని వ్యతిరేకించి తీరుతామని రైతులు భీష్మించుక్కూర్చున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని ఆ సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, రైతులతో చర్చలు ఎప్పుడు ప్రారంభిస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. అంటే కేంద్ర అధిష్ఠాన కటాక్షం పైనే అంతా ఆధారపడి ఉందన్న మాట!

## లిటిల్ బ్లూమ్స్ లో రంగవల్లిక పోటీలు..



గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని లిటిల్ బ్లూమ్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం రంగవల్లిక పోటీలు నిర్వహించారు. పోషకులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణ ముగ్గులతో నిండిపోయింది. పోషకులు వేసిన ముగ్గులు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. పోషకులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంక్షేమ, బీజేపీ మహిళా మోర్చ నాయకురాలు సోమారపు లావణ్య, డాక్టర్ లక్ష్మి వాణి, భీనా సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాముని గుండాలపై ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం..

**- ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**



గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి) ఇతిహాస ప్రాముఖ్యత గల రాముని గుండాల కొండ మీదా స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్వామి వారికీ అభిషేకం అర్చన, విష్ణు సహస్ర నామ పారాయణము నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామీ వారిని భక్తులు దర్శించుకున్నారు. కొండపై ఉత్సవ విగ్రహాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించబడినది. ఈ కళ్యాణములో 15 జంటలు పాల్గొని స్వామివారి కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిపించారు. అనంతరం స్వామీ సన్నిధిలో శ్రీవారి సేవా మహిళా కోలాటం సభ్యులు భజనలు కోలాటములతో ఆటపాటలతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి, రవిందర్ గౌడ్, శివ ప్రసాద్, కట్కూరి నరేష్ గౌడ్, గున్నాల శ్రీనివాస్, గంగాధర్, లింగయ్య, సంజీవ్ రెడ్డి ఆలయ పూజారి వెంకటేశ్వర్లు చారి,నరేష్‌చారి పాల్గొన్నారు.

## జిడికె వన్ ఇంక్లైన్ చెక్ పోస్టు వద్ద లైట్లు ఏర్పాటు చేయండి

**- బొగ్గు కుప్పలను రోడ్డు మూల మలుపుల వద్ద డంపు చేయొద్దు.**

**- రాత్రి పూట వాహన దారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడండి**

**- సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్**

గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వన్ ఇంక్లైన్ చెక్ పోస్టు రోడ్డు వరకు ఉన్న లైట్లు రాత్రు లందు సరిగా వెలగడం లేదని, వెంటనే ఎల్.ఇ.డి లైట్లు ఏర్పాటు చేసి వాహన దారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపు నూరి రమేశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో ఆర్జీ వన్ యాజ మాన్యం ను కోరారు. అదేవిధంగా



ఈ రోడ్డు మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలు ఉండడం వల్ల రాత్రి పూట భారీ వాహనాలు వచ్చేటివి ఏర్పడడం లేదని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలు డంపు చేయకుండ చర్యలు తీసుకోవాలని, ఈ రోడ్డు మీదుగా గోదావరిఖని నుంచి వివిధ కాలనీ లలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు వివిధ గనులకు తమ విధులను నిర్వహించేందుకు వెళ్తార ని, అదేవిధంగా ముస్త్యాల, సుందిల్ల, జనగామ గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం గోదావరిఖని కి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. రాత్రి పూట వెళ్ళె వారు లైట్ లు లేక పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కనుక యాజమాన్యం స్పందించి ఎల్.ఇ.డి లైట్లు ఏర్పాటు చేసి ఈ రోడ్డు నుంచి వెళ్ళె వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## గోదావరిఖని లో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

**- విదేశీ వ్యవహారల శాఖ మంత్రి జై శంకర్ జి కి లేఖ రాసిన మద్దెల దినేష్**

**- పెద్దపల్లి ఎంపీ పాస్ పోర్ట్ ఆఫీస్ ఖనిలో ఏర్పాటు చేసే లా కృషి చేయాలి**



గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్ జి కి లేఖ ద్వారా కోరామని శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశంలో ఆర్థిక వ్యవస్థ, ప్రపంచీకరణ విస్తరించినందున పాస్‌పోర్ట్‌లు దానికి సంబంధిత సేవలకు డిమాండ్ పెరిగిందని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి, పాస్‌పోర్ట్ సేవలను మెరుగుపరచ డంపై దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం మే 2010లో పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్ (పి.ఎస్.పి ) ని ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పి.పి.పి) మోడ్ లో అభివృద్ధి చేయబడిన ఈ ప్రాజెక్ట్, పాస్‌పోర్ట్, సంబంధిత సేవల డెలివరీ కోసం సరళమైన, సమర్థవంతమైన, పారదర్శక విధానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల జాబితా దేశంలో మొత్తం 37 పాస్‌పోర్ట్ కార్యాలయాలు ఉన్నాయని, పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్‌లో భాగంగా దేశంలో ప్రారంభించబడిన 93 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలకు (పి.ఎస్.కే) ఈ కార్యాలయాలకు అదనమని ఆయన తెలిపారు. దేశంలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలు (ఆర్.పి.ఓ) దేశంలోని ప్రతి మూలలో ఉన్నా, కొన్ని ప్రధాన కేంద్రాలలో లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని దాని పొరుగు ప్రాంతాలలో గణనీయమైన జనాభా ఉందని, వారు ఉపాధి, చదువు, వ్యాపారం, ఇతర ప్రయోజనాల కోసం తరచుగా గల్ఫ్ తో పాటు ఇతర దేశాలకు కూడా వెళ్తారని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫలితంగా, పాస్‌పోర్ట్ సేవలను కోరుకునే వ్యక్తులు కరీంనగర్, నిజామాబాద్, హైద్రాబాద్ లాంటి దూరం ప్రయాణించ వలసి వస్తుందని, దీని వల్ల పాస్ పోర్ట్ కావాల్సిన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

పెద్దపల్లి జిల్లాలోనే ప్రాంతీయ ప్రత్యేక పాస్‌పోర్ట్ కార్యాలయం లేకపోవడం వల్ల పౌరులకు అనేక సవాళ్లను ఎదురుకుంటు న్నారని , సకాలంలో, అవసరమైన పాస్‌పోర్ట్-సంబంధిత సేవలకు వారి ప్రాధాన్యతను అడ్డుకుంటుందన్నారు. గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న భారాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించవచ్చు, వారు ప్రస్తుతం పడుతున్న కష్టాలను తగ్గించవచ్చన్నారు. గోదావరిఖనిలో పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రభుత్వ కీలకమైన సేవలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ విషయంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి, స్థానిక పెద్దపల్లి ఎంపీ కూడా శ్రద్ద వహించి ప్రజల అవసరాలను గుర్తించి పరిశీలన చేయాలని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం గోదావరిఖని వాసులకు సులభతరమైన పరిపాలనా ప్రక్రియలను చేయడానికి ఒక అద్భుతమైన ముందడుగు పడుతుందన్నారు. కేంద్ర మంత్రి, ఎంపీ వంశీ ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకుం టారని, అందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆయన పంపిన లేఖలో కోరామని దినేష్ తెలిపారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**- మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత**



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 10 ప్రజా కలం) జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంగా మెట్ పల్లి మున్సిపాలిటీని తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్పర్సన్ సుజాత సత్యనారాయణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేషనల్ హైవే నూతన డివైడర్లపై మున్సిపల్ చైర్ పర్సన్ రానావేణి సుజాత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆకాలిఫా, కూలియస్ 600 మొక్కలను నాటారు. అనంతరం చైర్పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ నూతన డివైడర్లపై 600 మొక్కలను నాటుతున్నామని మెట్ పల్లి ని పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపార. డివైడర్ మధ్యలో పూల మొక్కలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు వన మహోత్సవ కార్యక్రమం భాగంగా ప్రతి ఇంటి వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని సూచించారు. మెట్పల్లి మున్సిపాలిటీని పచ్చదనంలో ఇతర మున్సిపాలిటీలు ఆదర్శంగా తీసుకునేటట్టు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి సానిటేషన్ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, నిజాం, అశోక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఎండపల్లి మండల తహసిల్దార్ వినతి

**- బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో**

**- కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్**



ఎండపల్లి, జనవరి 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ హమీలను అమలు చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరుతు ఎండపల్లి మండలం తహసీల్దారు గారికి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు ఈ రోజు భారతీయ జనతా పార్టీ కిషాన్ మోర్చా అధ్వర్యంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టొలొ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియు పంటపొలాలకు చివరి అయకట్టు వరకు సాగు నీరు అందించి రైతును అదుకొవాలని కోరుతూ ఎండపల్లి మండలంలోని తహసీల్దారు కార్యాలయం ముందు ఉన్న ప్రధాన రహదారి పైన ధర్నా చేసి అనంతరం తహసీల్దారు గారికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు, ఎండపల్లి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రావు హనుమంత రావు,కిషాన్ మోర్చా అద్యక్షుడు కొక్కిరాల రజిన్ కాంత్, జెల్ల శ్రీనివాస్,మరియు రైతులు బిజెపి మండల్ ప్రధాన కార్యదర్శి మంచుకట్ల రవి, పొన్నం నరేష్ గోపినవేని గంగచలం,సిగిరి అనంద్ మూల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ-1 సందర్శించిన చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ బి.ప్రభాకర్..

గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి ఆర్జీ-1ను చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, సీసీఎఫ్ కాళేశ్వరం సర్కిల్ డాక్టర్ బి.ప్రభాకర్. పెద్దపల్లి జిల్లా ఫారెస్ట్ అధికారి సి.హెచ్.శివయ్య రామగుండం ఏరియా 1 మేడిపల్లి ఉపరితల గని సందర్శనార్థం బంగ్లాన్ ఏరియాకు వచ్చారు. వారిని ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా



సి.ఎ. ల్యాండ్లో భాగంగా సుమారు 650 హెక్టార్ల విస్తీర్ణంలో గల మేడిపల్లి ఉపరితల గనికి సంబందించిన మ్యాపులను పరిశీలించారు. తదనంతరం మేడిపల్లి ఉపరితల గనిని సందర్శించి మేడిపల్లి వ్యూ పాయింట్ వద్ద నుండి క్వారీ ఓవర్ బర్డెన్ డంపులపైన పెంచిన అటవీ ఏరియాను పరిశీలించారు. కొత్తగూడెంలో వి.కే ఓసిపి ప్రాజెక్ట్ కోసం మేడిపల్లి ఉపరితల గని వద్ద ప్రతిపాదించిన 'ఫారెస్ట్ ల్యాండ్'లను పరిశిలించారు. మేడిపల్లి ఉపరితల గని పరిసరాలలో ఆటవిని విస్తారంగా ఏవిధంగా అభివృద్ధి చేయాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎస్టేట్ డిజీఎం కుమారస్వామి, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, ఎస్టేట్ మేనేజర్ సాంబశివ రావు, మేనేజర్ మల్లిఖార్జున్యాయాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం..



గోదావరిఖని, జనవరి 10: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం నియోజకవర్గం గోదావరిఖని 7వ డివిజన్ పరిధిలో నివాసముండే పాంచాల నరేష్ అనే వ్యక్తి గత నెల 8వ తారీఖున రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి, అత్యవసర పరిస్థితుల్లో మంచిర్యాల్ పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఈ రోడ్డు ప్రమాదంలో తన మిత్రుడు మరణించగా, నరేష్ మాత్రం తీవ్ర గాయాలతో బయటపడ్డాడు, వృత్తిరీత్యా డిటిపి ఆపరేటర్ గా పనిచేస్తూ తన తల్లిని పోషించుకుంటున్నాడు, ఆస్పత్రిలో చికిత్స కయ్యే ఖర్చును కూడా భరించుకోలేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబ దయనీయ పరిస్థితిని చూసి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ళహరీష్ రెడ్డి తక్షణ వైద్య ఖర్చుల కోసం 10,000 రూపాయలను బాధిత కుటుంబానికి అందించాల్సిందిగా ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం ఆసుపత్రి లో నరేష్ ని, అలాగే తన తల్లినీ కలిసి వారిని పరామర్శించి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపు ఎల్.ఆర్.ఎస్ స్కీం ను రెగ్యులరైజేషన్ చేసుకోవాలి..

### - రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ జే. అరుణశ్రీ

గోదావరిఖని, జనవరి 19: (ప్రజా కలం ప్రతినిధి)



లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో 2020 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగాల్లో సంప్రదించి నిర్ణీత రుసుం, అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ జె. అరుణశ్రీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుం గా చెల్లిస్తే సరిపోతుందనీ, అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు కాబట్టి రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మునిసిపాలిటీలలో ఇదివరకు ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీ

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి ,10 (ప్రజాకలం)ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన అధ్యాపకులు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో కళాశాల విద్యార్థినీలు ఉత్సాహంగా



పాల్గొని విభిన్న ఆకృతులతో సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా అందమైన ముగ్గులు వేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంస్కృతి ఆచారాలు పండుగ విశిష్టతలను విద్యార్థులకు తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు కళాశాల నిర్వహించడం జరుగుతుందని ప్రతి విద్యార్థి రోజు కళాశాలకు వచ్చే విధంగా మన కళాశాలలో మధ్యాహ్న భోజనం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి విద్యార్థి కళాశాలకు రోజు వచ్చి ప్రత్యేకంగా నిర్వహించే స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు పొందాలని కోరారు. అందమైన ముగ్గులు వేసి గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను తపస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.లింబగిరి, మురళి జువెలర్స్ బెజ్జారపు మురళి, ప్రిన్సిపాల్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్,శ్రీనివాస్, జగపతి, మహేశ్వరి, నరసయ్య, రాజేశ్వరరావు, ప్రతిభ, సుదర్శన్, వెంకటేశ్, మంజుల, స్వర్ణలత,జాకీర్, జమున, నవీన్ కుమార్, నాగేశ్వర్, అమీనా,పీరదౌసి, సాజియా, భార్గవి, బాలరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### వేదవ్యాస పాఠశాలలో ముందస్తు

## సంక్రాంతి సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,జనవరి10:(ప్రజా కలం ప్రతినిధి)మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించి అనంతరం చిన్నారులకు భోగి పళ్ళు పోసి మాతృమూర్తులు ఆశీర్వదించారు. పరమాన్నం వండి పిల్లలకు ప్రసాదం గా అందించారు. భోగి మంటలు వేసి చిన్నారులు ఆనందంగా పాడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు కచ్చితంగా తెలియాలని అలా తెలిపే విషయంలో వేద వ్యాస హై స్కూల్ ముందుంటుందని,ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దానితోపాటు,సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని పిల్లలకు వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి పోచంపల్లి శ్యామల,ద్వితీయ బహుమతి బెజ్జాల రాణి తోపాటు పోటీలో పాల్గొన్న దాదాపు 80 మంది మహిళలకు పాఠశాల తరఫున డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపల్ కోటసదయ్య కరస్పాండెంట్ చింతల దేవమని దారుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలు తమ చేతుల మీదుగా వారి పిల్లలకు,ఇతరులకు భోగి పళ్ళు పోసే అవకాశాన్ని ఇచ్చినందుకు వారు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లావణ్య,అర్చన,శ్వేత, శ్రీకాంత్,కావ్య, శ్రీలేఖ,జోష్న,దేవి,శ్రావణి,కావ్య,లక్ష్మి, రాజేశ్వరి,అశోక్,క్రాంతి, బద్రి వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.



## ఆధునికత పేరుతో మహిళలలో క్షీణిస్తున్న సాంప్రదాయాలు

### ఘనంగా మహిళలకు ముగ్గుల పోటీలు - విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం



పెద్దపల్లి,జనవరి10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి

ఆధునికత పేరుతో హిందూ మహిళల్లో నానాటికి పండగల విశిష్టతలు క్షీణిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం ఆందోళన వెలిబుచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో శిశుమందిరం పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సంక్రాంతి సాంప్రదాయాలను పునరు త్తేజపరచడానికి మహిళాశక్తిని జాగృతపరిచి,సుసంపన్నమైన సమాజాన్ని నిర్మించాలన్న ధ్యేయంతో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి పనిచేయడం గొప్ప విషయమన్నారు. కులాలు, వర్గాలు,వర్ణాలకు అతీతంగా హిందూసమాజం సంఘటితంగా ఉండాలని, ముగ్గులోని వివిధ రకాల రంగులవలె హిందూ సమాజంలోని అందరూ కలిసి హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ ధర్మాన్ని రక్షించే పవిత్రమైన కార్యం ప్రతి ఇంటిలోని మహిళ వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి,సాంప్రదాయాలని పిల్లలకు నేర్పాల్సిన బాధ్యత ప్రతీ తల్లిపై ఉన్నదన్న ఆయన హిందూ ధర్మాన్ని బోధించని కారణంగానే ధర్మం పట్ల పిల్లలకి నిష్ఠ,దేవుని పట్ల భక్తి తగ్గుతున్నదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనివల్లనే మనకు పండగలపై అవగాహన లోపిస్తున్నదని అన్నారు. సమాజంలో ధర్మాన్ని రక్షించే పర్వదినముగా సంక్రాంతి పండగను జరుపుకోవాలని,ముగ్గుల ద్వారా శారీరక,మానసిక సంతృప్తి మహిళకు కలుగుతుందనన్నారు. హిందూధర్మంలో ప్రతి పండుగకి శాస్త్రీయబద్ధమైన సాంప్రదాయం ఉన్నదని,సంక్రాంతి పర్వదినాన్ని యావత్ హిందూవులంతా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పోటీలలో పాల్గొన్న మహిళలకి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృశక్తి జిల్లా సంయోజిక ఠాగూర్ తారాబాయి,విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు విజయ్,ప్రఖండ కార్యదర్శి కొట్టె మహేందర్,మాతృ శక్తి ప్రఖండ సంయోజక కవిత,సత్సంగ ప్రముఖ మంతెన వేదశ్రీ,నాయకులు బొమ్మకంటి రవి,మురళి,జుంజుపల్లి దిలీప్,మణిదీప్,రాజ్ కుమార్, కార్యకర్తలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నీటి విధానంపై మంత్రి స్పష్టత ఇవ్వాలి

### - రెండు పంటలకు సాగునీరు అందించాలి
### - పదేళ్లలో ఒక్క ఎకరం ఎండకుండా సాగునీరు ఇచ్చాం
### - గుండారం రిజర్వాయర్‌లోకి ఇప్పటి వరకు నీళ్లు రాలే
### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలంజిల్లాప్రతినిధి) రైతులు సాగు చేసే పంటలకు సాగు నీరు అందించే నీటి విధానంపై మంథని ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్‌ను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ గుండారం రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఎనిమది ఫీట్ల మేర మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. రిజర్వాయర్‌లో 12ఫీట్లు ఉండే కింది ప్రాంతాలకు నీళ్లు విడుదల చేయడంతో పాటు మత్స్యసంపదను కాపాడుకోవడం ఏండ్లుగా ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే జనవరి-10 వచ్చినా ఇప్పటి వరకు శ్రీరాంసాగర్ నీళ్లు రాలేదని,అసలునీళ్లు వస్తయా రావా అనే మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గత ఏడాది సైతం గుండారం రిజర్వాయర్ ద్వారా నీళ్లు వస్తాయనే నమ్మకంతో పంటలు సాగు చేస్తే నీళ్లు లేక పంటలన్నీ ఎండిపోయయని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సాగునీటి విషయంలో ఇప్పటి వరకు మంత్రి స్పందించలేదని,ఏమీ మాట్లాడటం లేదన్నారు. కనీసం కలెక్టర్ ద్వారానైనా ప్రకటన చేయించలేద న్నారు. రెండు రోజుల క్రితం ఎస్సారెస్పీ ఈఈ సాగునీటి విషయంపై సమావేశం పెట్టినట్లు పత్రికల్లో చూశానని, కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై ఈఈని కలిస్తే రెవెల్లి వరకు నీళ్లు వచ్చాయని,జనవరి 11 సాయంత్రం వరకు నీళ్లు వస్తాయని చెప్పినట్లు ఆయన తెలిపారు. పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం శ్రీరాంసాగర్,ఎస్సారెస్పీల ద్వారా గుండారం రిజర్వాయర్‌లోకి నీటిని అందించి రెండు పంటలు సాగు చేసుకునే విధంగా నీళ్లు అందించామని తెలిపారు. ఈనాడు మంత్రి మాత్రం సాగునీటి విషయంలో మాట్లాడటం లేదని,మా మాటలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో 80 శాతం వ్యవసాయంపై ఆధారపడి



జీవించే ఎస్సీ,ఎస్టీ, బీసీల ఆకలి తీర్చాలనే ఆలోచనతోనే ప్రజాజీవితంలోకి వచ్చామని, ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేసి దగ్గరయ్యామని,ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. మంత్రిగా ముఖ్యమంత్రితో పొగిడించుకుంటున్న మంత్రి ఇక్కడి రైతుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు,రైతులు ఓట్లు వేసి గెలిపిస్తేనే కదా ఈనాడు ముఖ్యమంత్రి పక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైన మంత్రి స్పందించి ఎంత ఆయకట్టుకు నీళ్లు ఇస్తరో,ఎక్కడి వరకు నీళ్లు ఇస్తరో మత్స్య సంపదను ఎలా కాపాడుతారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గం లోని ప్రతి రైతు రెండు పంటలు సాగు చేసుకునే విధంగా సాగునీరు అందించాలని అన్నారు. రైతులకు ఏదో మేలు చేశామని గొప్పలు చెప్పుకోకుండా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈసారి వానాకాలంలో సైతం పంట దిగుబడి తగ్గిందని,ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఫలితం కూడా లేదని,బోనస్ కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగునీటి విషయంపై వెంటనే స్పష్టత ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు,బీఆర్ ఎస్ నాయకులు,కార్యర్తలు పాల్గొన్నారు.

## 39 పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

### - విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
### - మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

ఎండపల్లి, జనవరి 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని 39 ప్రభుత్వ పాఠశాలల కు వంట పాత్రలు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాడి గోపిక-జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులు కృషి కోసం పనిచేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు వంట పాత్రలను పంపిణీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వంట పాత్రలను పంపిణీ చేయడం హర్షనియంగా ఉందని తెలి



పారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్, సూపరిండెంట్ సూర్యారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, చంద్రకళ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్ మాజీ ఉప సర్పంచ్ గుండాడి సందీప్ రెడ్డి సింగతి వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్ బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ గౌడ్ కూస లక్ష్మణ్ ఇంజపూరి రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఊషన్నపల్లి పాఠశాలలో

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



కాల్వశ్రీరాంపూర్,జనవరి10:(ప్రజాకలం ప్రతినిధి)మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఉదయాన్నే పిల్లలు ప్రత్యేకమైన దుస్తుల్లో అందంగా ముస్తాబై పాఠశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఉపాధ్యాయులు పిల్లలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపుగా రెండు గంటల పాటు పిల్లలు రకరకాల రంగు రంగుల రంగులు వేశారు. అనంతరం పతంగులు ఎగరవేశారు. సంక్రాంతి పండుగ ఉత్సవాలను ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు. రేపటి నుంచి పాఠశాలకు సెలవు కావడంతో పిల్లలు ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని,పండుగ ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. పాఠశాలలో పిల్లల కోసం పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో పాటు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,బండారు స్రవంతి,పిల్లలు పలువురు పాల్గొన్నారు.

## ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు

### - పాఠశాలలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




మెట్ పల్లి ప్రతినిధి, జనవరి10 , (ప్రజాకలం) డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ,ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండల లోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థిని, విద్యార్థులకు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. హరిదాసులు గంగిరెద్దులు భోగి కనుమ ఏర్పాట్లను చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాలను ఆడంబరంగా జరుపుకున్నరు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మారం తిరుపతికి డాక్టరేట్



పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అమెరికా దేశానికి చెందిన ప్రఖ్యాత విచువల్ యూనివర్సిటీ అయిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి చెందిన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల వాస్తవ్యులు మారం తిరుపతి యాదవ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల కాపరుల స్థితిగతులు, ఆర్థిక ఎదుగుదల,మాంస ఉత్పత్తిలో నూతన పద్ధతులపై గత 12 సంవత్సరాల నుండి పరిశోధన,అధ్యయనం చేస్తున్న క్రమంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ ను శుక్రవారం తమిళనాడు రాష్ట్ర రాజధాని మద్రాస్ నగరంలో రాజ అన్నమలై మంద్రం నందు యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పి.మాన్యువల్,వైస్ చాన్సలర్ రిటైర్డ్ తమిళనాడు హైకోర్టు జడ్జీ,డాక్టర్ కె.వెంకటేశన్ గార్ల చేతుల మీదుగా తిరుపతికి అందించారు. డాక్టరేట్ అందించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారికి మారం తిరుపతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### - కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి-సన్నీ

పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పర్యవేక్షణలో శుక్రవారం నారాయణస్వామి నగర్ లో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రైనేజీలో మురుగు తొలగించి,బ్లీచింగ్ పౌడర్ చల్లారు. వార్డులో పారిశుధ్యం,క్లోరినేషన్ పనులు చేపట్టారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసన్ పల్లి ఎల్లమ్మ,తొగరి తార,కుర్ర లక్ష్మి,రేవల్ల శ్రీనివాస్,మున్సిపల్ అల్క జవాన్ కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# యువ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

## - నవభారత్ రాష్ట్ర సభ్యులు ఆవుల రమేష్



పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్రంలోని యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు తనవంతు కృషి చేస్తానని నవభారత్ యంగ్ అడ్వకేట్స్ యంగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు ఆవుల రమేష్ అన్నారు.ఇటీవల రాష్ట్ర సభ్యుడిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తెలంగాణాలోని బార్ అసోసియేషన్ సభ్యులందరిని ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు సహకారమందిస్తానన్నారు.కొత్తగా కోర్సు పూర్తి చేసుకొని న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన యువ న్యాయవాదులకు ప్రభుత్వం ఆర్థిక సహకారలందించాలని కోరారు.అదేవిధంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వెళిబుచ్చారు.కాగా తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# అంబరాన్నంటిన గేమ్ చేంజర్ సంబరాలు

## - గేమ్ చేంజర్ టీషర్ట్ లతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానుల హంగామా




పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ చిత్రం విడుదల సందర్భంగా పట్టణంలోని సంగీత థియోటర్ వద్ద శుక్రవారం మెగా అభిమానుల సందడి నెలకొంది.రామ్ చరణ్ ఫ్యాన్స్ అద్యక్షుడు కర్ర అజయ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను సంగీత థియేటర్ యజమాని ఆదూరి అనిల్ రెడ్డి,రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు వీరమల్ల విద్యాసాగర్ రావు,జిల్లా రక్తనేత్రదాన కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ లచే కట్ చేయించి మెగా అభిమానులు స్వీట్లు పంపణీ చేశారు.రామ్ చరణ్ అభిమానులు గేమ్ చేంజర్ టీషర్టులు ధరించి జండాలతో సందడి చేశారు.సంక్రాంతి పండగవేల గేమ్ చేంజర్ చిత్రం ఘన విజయం సాదించడం తోపాటు రికార్డులను తిరగరాయడం ఖాయమని మెగా అభిమానులు ఆశాబావం వ్యక్తం చేశారు.ఈ సంబరాల్లో మెగా అభిమానులు కొడపత్రి శ్రావణ్,రాసూరి హరికృష్ణ,ఈర్ల అజయ్,కనుకుంట్ల శివకుమార్,పెర్క నీరజ్,మేకల కుమార్,కొరిమి శ్రీనివాస్,కట్ల మధూకర్,ముత్యాల రాజు,కలబోయిన అజయ్,చేగొండ రవి తోపాటు మెగా అభిమాలు పాల్గోన్నారు.

# అలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

## - ఉత్తరద్వారం ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు
## - అలాయలలో స్వామి వారి పల్లకి సేవలు




ఇబ్రహీంపట్నం జనవరి 10 (ప్రజా కలం ప్రతినిధి )

మండలం లోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, పకిర్ కోండాపుర్, వేములకుర్తి, ఎర్దండి, కోమటీకోండాపుర్,వర్షకోండ,ఇబ్రహింపట్నం, డబ్బ గ్రామలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఎకాదశి వేడుకలు ఘణంగ జరిగాయి. ఈసందర్భంగా గ్రామలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, గోపాలకృష్ణ స్వామి తదితర అలాయలలో అలయకమిటి లు స్వామి వారి ఉత్తరద్వారం దర్శనం ఎర్పాట్లు చేశారు. మహిళలు భక్తులు అదిక సంఖ్య లో పాల్గని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.అలయం లో స్వామి వారి పల్లకీ సేవ జరిగింది. అనతరం దనురుమాస ఉత్సవాలలో భాగంగా 26 వ పార్షం చెప్పి అర్చకులు నక్షత్ర హారతి, పంచ హరతి,కర్పూర హరతులు ఇచ్చి భక్తులకు తిర్ధప్రసాధ వితరణ చేశారు. ఈకార్యక్రమంలో అలయకమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుల్లకోట విద్యుత్ ఉపకేంద్రంలో

# విద్యుత్ కు అంతరాయం

## - రైతులు మాకు సహకరించగలరు :ఏఇ బండి సమ్మయ్య

ఎండపల్లి జనవరి 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో నేడు శనివారం రోజున ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు రెండవ శనివారం రోజున గుల్లకోట (సబ్ –స్టేషన్) ఉప విద్యుత్ కేంద్రం లో మెయింటనెన్స్ దృశ్య ఉప విద్యుత్ కేంద్రం లో మరమ్మతులు చేయడానికి విధ్యుత్ సరఫరా నిలిపివేయ బడును. కావున గుల్లకోట సబ్ స్టేషన్ పరిధిలోని గుల్లకోట చర్లపల్లి కొండాపూర్ మరియు ఆత్మకూర్ గ్రామాల ప్రజలు విధ్యుత్ అంతరాయనికి సహకరించగలరని ఈ ఆపరేషన్ రాజారాంపల్లి విద్యుత్ శాఖ ఏఇ బండి సమ్మయ్య తెలిపారు.



## జీడికే 2వ గనిలో

# యువ కార్మికుడు మృతి

గోదావరిఖని, జనవరి 10 : (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ–1 ఏరియా పరిధి జీడికే. 2వ గనిలో యువ కార్మికుడు మొదటి షిఫ్ట్ లో హాజరు పడి గొల్లపల్లి నరేష్ గుండెనొప్పితో శుక్రవారం మృతిచెందాడు. సింగరేణిలో రక్షణ చర్యలు పాటించడంలో సింగరేణి యాజమాన్యం విఫలమవుతూనే ఉన్నది సింగరేణి కార్మిక వర్గానికి ప్యాటల్ యాక్సిడెంట్.. శారీరకంగా ఇలాంటి రుగ్మతలు లేకున్నా కార్మికులు వయసుతో నిమిత్తం లేకుండా ఆయా సందర్భాలలో ఇన్ మస్టర్ పడి చనిపోవడం జరుగుతోంది. కార్మికుల సంక్షేమం.. రక్షణ చర్యలో భాగంగా ఒక మైన్ కు అంబులెన్స్ ప్రొవైడ్ చేస్తూ, డాక్టర్ లేదా హెడ్ నర్సును గనులపై సమకూర్చితే ప్రమాదాలను నివారించటానికి ఆస్కారం ఉంటుంది. సింగరేణి కార్మికుల స్థితిగతులపై పొల్యూషన్ ప్రభావంతో గుండెనొప్పితో గొల్లపల్లి నరేష్ ఇన్–మస్టర్ పడి కుప్పకూలడం జరిగింది. సిపిఆర్ తెలిసిన డాక్టర్ పర్యవేక్షణలో రక్షణ పరికరాలు అందుబాటులో ఉంటే కార్మికుడు చనిపోయేవాడు కాదని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం విచారం వ్యక్తం చేస్తోంది. చనిపోయిన కార్మికుని కార్మిక కుటుంబ సభ్యులను పరామర్శించి... ఆత్మకుశాంతి చేకూరాలని, కుటుంబం ధైర్యాన్ని కోల్పోవద్దని కార్మికుని కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి తెలిపింది. నరేష్ కుటుంబంలో తన భార్యకు సూటేబుల్ జాబ్ విద్యార్హతను



బట్టి కల్పించా లని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమార స్వామి, ఆర్జీ రీజియన్ ఉపాధ్యక్షులు మీర్జా ఫయాజ్ బేగ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే శుక్రవారం నుంచి సింగరేణి మైన్స్ లో రక్షణ చర్యలో భాగంగా అంబులెన్స్ ను డాక్టర్ ను సమకూ ర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బొగ్గు బావులలో ఓపెన్ కాస్ట్ పరిసర ప్రాంతాలలో శబ్దకాలుష్యం వాయు కాలుష్యం నివారించుటకు తగిన చర్యలు తీసుకుంటే కార్మిక కుటుంబాలను ప్రమాదాల నుండి నివారించవచ్చని పేర్కొన్నారు. రేపు జరిగే గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల జేసిసి సమావేశంలో చనిపోయిన కార్మికునికి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబ సభ్యులకు సూటబుల్ జాబు మూడు నెలలలో ఇప్పించటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వెన్నంపల్లి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,జనవరి10:(ప్రజాకలం ప్రతినిధి) మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లులకు కు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.పాఠశాలకు సెలవు కావడంతో పిల్లలు ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని,పండుగ ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు వివరించారు.ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ,బహుమతులు అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల నృత్యాలు,హరిదాసు వేషధారణ, గాలిపటాలు ఎగరవేయడం,భోగి మంటలు,విద్యార్థులకు



భోగి పండ్లు వంటి కార్యక్రమాలు పండగ ఉట్టిపడేలా ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచాయి.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మల్లికార్జున్,సుహాసిని,పల్లవి,సుమల,పిల్లల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

## హట్య తండాలో ఉచిత గర్భకోశ వ్యాధులు

# చికిత్స శిబిరం ఏర్పాటు

## - ముఖ్యఅతిథిగా పశు వైద్యాధికారి డాక్టర్ కే. రాజు



జనవరి 10, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/ పర్వతగిరి) శుక్రవారం రోజున పర్వతగిరి మండలం హట్యతండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన, గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యఅధికారి డా,,కె. రాజు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డా,,కె. రాజు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 107పశువులు రాగా 39 ఎదకు రాని పశువులకు 28 దూడలకు నట్టల నివారణ మందులు 6 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, 4 కృత్రిమ గర్భధారణ 18 సాధారణ చికిత్సలు జరిపారు. ఈ శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కె. రఘువీర్, గోపాలమిత్రులు పి.వెంకటేశ్వర్లు, బి.లక్ష్మయ్య, డి. కుమారస్వామి, టి.ఉపేందర్, గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో రెవెన్యూ పరిధిలో

# కాంట్రాక్టర్ కోసమ ఎంఎస్పి కాలవ మట్టి తవ్వకాలు

మధిర జనవరి 1 (ప్రజా కలం న్యూస్) మధిర మండలం వంగవీడు గ్రామంలో అక్రమ తవ్వకాలను, మట్టి మాఫియాలు ప్రోత్సహిస్తున్న అధికారులురైతుల పొలాల్లో సైతం ఇష్టానుసారం మట్టిని తవ్వుకునేందుకు కాంట్రాక్టర్ కాసులకు కొమ్ము కాస్తున్న అధికారులుతక్షణవే ఈ అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్య



తీసుకోవాలి అని డిమాండ్జడ్పీ మాజీ చైర్మన్, మధిర నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు మధిర మండలం సిరిపురం వంగవీడు మధ్యగల ఉపయోగంలో లేని సాగర్ పంట కాలవ లో కాంట్రాక్టర్ల కోసం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టటంతో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రైతుల ఆందోళన మేరకు అక్రమ తవ్వకాల వద్దకు వెళ్లి తవ్వకాలను పరిశీలించారు, ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఉపయోగంలో లేని సాగర్ పంట కాలవను హైవే రోడ్ల నిర్మాణం కొరకు అక్రమ తవ్వకాలను మొదలుపెట్టి రెండు, మూడు అడుగులు లోతు గల కాలువను పది అడుగుల లోతు, వెడల్పు పెట్టి రైతుల పంట పొలాలు ధ్వంసం అయ్యే విధంగా అటు ఇటు కట్టగా ఉన్న కట్ట మట్టిని కూడా ఎత్తి తోలకాలు చేయడం జరుగుతుందని రైతులు అన్యాయం జరిగితే ఊరుకోమని అధికారులు తక్షణమే స్పందించి రైతులకు ఇబ్బంది కలగకుండా తవ్వకాలను నిలిపివేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, రైతు ప్రభుత్వం అని వట్టి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వంలో, స్వయానా ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో ఇలా దళిత రైతులకు ఇలా అన్యాయం జరగడం బాధాకరమని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు,మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, పార్టీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి నరసింహారావు,చిదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు, వేల్పుల శ్రీనివాస్, రైతులు మోదుగు సంపత్, దర్శి నాగేశ్వరరావు, బొగ్గుల నర్సిరెడ్డి, ఓబుల ఆదినారాయణ రెడ్డి తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు హాజరైనరు.

# ప్రతి పండుగ వెనుక శాస్త్రీయత ఒదిగి ఉంది

## - మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి



పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రతి పండుగ ఉత్సవాల వెనుక శాస్త్రీయత ఒదిగి ఉందని,దానికి ఒక ప్రత్యేకత ఉందని పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలోని ట్రినిటీ బిఈడి డిఈడి కళాశాల విద్యార్థుల ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గులు వేసిన విద్యార్థులను అభినందిస్తూ ఆ ముగ్గుల యొక్క ప్రత్యేకతను వివరిస్తూ సైన్స్ అనేది ప్రతి పండుగలా వెనుక దాగి ఉందని, భారతీయ సంస్కృతి ఈ విషయంలో చాలా ముందంజలో ఉందని పేర్కొన్నారు.గ్రామీణ జీవితానికి నిలువుటద్దంగా ఈ ముగ్గులు వేసిన విద్యార్థులను భావి ఉపాధ్యాయులుగా మార్గదర్శకంగా నిలుస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భోగిమంటల కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ముగ్గులపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ రజని,బుర్ర తిరుపతి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీతారెడ్డి,కాసులపల్లి పాఠశాల ఇన్చార్జి భూదేవి,కళాశాల అధ్యాపకులు దిలీప్ శర్మ,మధుకర్,రమేష్,తిరుపతి,సుజాత, అనురాధ,జ్యోతి,సునీత,శారద,అపర్ణ తదితరులు పాల్గొన్నారు..

# గాలిపటాలు ఎగిరేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

## - మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి




మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 10 (ప్రజాకలం) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించి, గాలిపటాలు ఎగరేసేటప్పుడు జాగత్తలు తీసుకోవాలని, చైనా మంజాను ఉపయోగించకుండా తమ పిల్లలకు తగు సూచనలు ఇవ్వాలని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కిరాణం షాపులలో చైనా మాంజాను అమ్మకం నిషేదం, ఉందని ఎవరైన అమ్మిన కఠినమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సంక్రాంతి సంధర్భంగా పిల్లలు సంక్రాంతి పండుగ గురించి సెలవులలో ఇంటికి రాగా వారిని కుటుంబ సభ్యులందరు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా పండుగ సందర్భంగా మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. అవసరమైన జాగ్రత్తలు పాటించి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

# యదేచ్చగా అక్రమ మట్టి తవ్వకాలు

## - ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
## - అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలి
## - శ్రీరాంపూర్ గ్రామస్తులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



కాల్వ శ్రీరాంపూర్,జనవరి10:(ప్రజాకలం ప్రతినిధి)కాల్వశ్రీరాంపూర్ మండలం కేంద్రంలో గల సర్వే(597)పాండవుల గుట్ట అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిందని,ఇట్టి భూమి కబ్జా కోరుల చేతుల్లో అన్యాక్రాంతమవుతుందని కాల్వ శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు శుక్రవారం తహసిల్దార్ ఎండి.వకిల్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే(597)లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి నుండి అక్రమ మట్టిని తరలిస్తు, దళారులు సొమ్ము చేసుకుంటున్నారని,మట్టిని తొడగా ఏర్పడిన ఖాళీ ప్రదేశాన్ని చదును చేసి కబ్జా కోరుల చేతిలో ఆక్రమికులవుతుందన్నారు.రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసి,ఇట్టి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చొరవ తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. దీనితోపాటు ఇప్పటికైనా పాండవుల గుట్ట ఉన్న భూమి విస్తీర్ణం కొలచి చుట్టూ కందకం ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# బోలెరోను ఢీకొన్న ద్విచక్ర వాహనం ఇద్దరు మృతి

పెద్దపల్లి,జనవరి 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా రంగాపూర్లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.పెద్దపల్లి ట్రాన్స్కోకు చెందిన బోలెరో క్యాంపర్ ను ద్విచక్ర వాహనం ఢీకొంది.ఈ ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట్ గ్రామానికి చెందిన రాజ్కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా,పెద్దపల్లి మండలం అప్పన్నపేట్ గ్రామానికి చెందిన అభినవ్ కు తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రుడినిపెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గ మధ్యలో అభినవ్ మృతి చెందాడు.సమాచారం అందుకున్న బసంత్ నగర్ ఎస్సై స్వామి ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## వెన్నంపల్లి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



కల్వశ్రీరాంపూర్,జనవరి10:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లులకు కు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.పాఠశాలకు సెలవు కావడంతో పిల్లలు ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగలు మన సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని,పండుగ ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు వివరించారు.ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ,బహుమతులు అందజేశారు.సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల నృత్యాలు,హరిదాసు వేషధారణ,గాలిపటాలు ఎగరవేయడం,భోగి మంటలు,విద్యార్థులకు భోగి పండ్లు వంటి కార్యక్రమాలు పండగ ఉట్టిపడేలా ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచాయి.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మల్లికార్జున్,సుహాసిని,పల్లవి,సుమలత,పిల్లల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

## స్పెక్ట్రా పాఠశాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు..

హనుమకొండ జనవరి 10 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ స్పెక్ట్రా పాఠశాలలో అంగరంగ



వైభవంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా పద్మజ కెమిస్ట్రీ ఎల్.బి.కాలేజ్ విశిష్ట అతిథులు లావణ్య ప్రెసిడెంట్ ఆఫ్ ఇన్నర్వీల్ క్లబ్ డా.ఎల్. రాంగోపాల్ రెడ్డి రిటైర్డ్ ఎన్.ఐ.టి డీన్ ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ పాల్గొని ఈ సందర్భంగా పాఠశాలలో బొమ్మల కొలువు,రంగవల్లులు, పతంగులు, గంగిరెద్దులు,కోడిపుంజులు కనువిందుచేశాయి.పిల్లలు ఎంతో ఉత్సాహంగా రంగవల్లుల పోటీలో పాల్గొని సంక్రాంతికి సంబంధించిన అన్ని విషయాలను వారి రంగవల్లులతో తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,ఉన్నత ఆశయం,సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు.ఉత్తమ పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారని తెలిపారు.విశిష్ట అతిథి రాంగోపాల్ రెడ్డి,ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పండుగలుపాఠశాలలో నిర్వహించుకోవడం వల్ల పిల్లలలో మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి భావి తరాలకు మన భారతీయ సంస్కృతి ఆదర్శమవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోపనపల్లి దూడల మల్లన్న జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



జనవరి 10, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) శుక్రవారం హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గోపనపల్లి దూడల మల్లన్న జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు. పర్వతగిరి మండలంలోని గోపనపల్లి దూడల మల్లన్న జాతర ఏర్పాట్లపై గ్రామ పెద్దలు, చైర్మన్ తో కలిసి ఎమ్మెల్యే తో మాట్లాడి ఈ జాతరకు తప్పకుండా హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, దేవస్థానం చైర్మన్ బెల్లం రాధిక రాజు, పాలకవర్గం సభ్యులు గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాషా, మాజీ సర్పంచు అశోక్, చందు, గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం..

హనుమకొండ జనవరి 10 ప్రజా కలం ప్రతినిధిచారిత్రక శైవ క్షేత్రమైన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర )ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ వీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవం



వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మేళ తాళాల మధ్య వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రాంతాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి సతీ సమేత శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకుంటున్నారు. కాగా శ్రీ వీరభద్ర స్వామి కల్యాణోత్సవం వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు.సతీ సమేత స్వామి వారి కల్యాణోత్సవంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దంపతులు, తర ప్రముఖులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## మహాదేవపురం ఎత్తిపోతల పథకం వద్ద పనుల పరిశీలన

మధిర జనవరి 10 (ప్రజా కలం న్యూస్)

మధిర నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మాత్యులు మాన్యశ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మహాదేవపురం గ్రామంలోని సుమారు 1000 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం ప్రారంభ దశకు చేరుకున్నది. అట్టి పనులను ఇరిగేషన్ శాఖ డిఇ నాగబ్రహ్మం, భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మండల



ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్, తదితరులు పరిశీలించారు.

## డిప్యూటీ సీఎం కి వినతిపత్రం అందించిన ఆశా వర్కర్లు



మధిర జనవరి 1 (ప్రజా కలం న్యూస్)

మధిర నియోజకవర్గ ఆశా లు మా సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా తమ సమస్యలను పరిష్కరించలేదని, కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలో వచ్చిన వెంటనే మా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి సంవత్సరం అయినది, ఆశాలకు కనీస వేతనము ఇవ్వలేదు పిఎఫ్, ఈఎస్టి, పెండింగ్ బిల్లులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఏఎన్ఎం ఉద్యోగాలతో ప్రాధాన్యాలు మొదలుకొని ముఖ్య మీరు ఇచ్చిన హామీలు, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కోరుతున్నామని వినతి పత్రాన్ని డిప్యూటీ సీఎం కార్యాలయంలో పిఏ రాజేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీజానాకి, టాగ్గు మేరీ ,పద్మ, వాణి, సుభాషిని విజయలక్ష్మి, శారద, సిఐటియు నాయకులు శీలం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....!!

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య - 40లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వికారాబాద్ జనవరి 10(ప్రజాకలం ప్రతినిధి ): గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.శుక్రవారం నవాబుపేట మండలంలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి,20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన.3,91,000/- (రూపాయలు మూడులక్షల తొంబైఒక్కవెయ్యి) విలువ గల 14 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళల కు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇం దిరమ్మ ఇళ్లు,పింఛన్లను



అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, డిఈ మాధవ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ గీతా సింగ్మండల కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు తలారి శేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ పద్మా వెంకట్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ఏంటి ఖదీర్,కందాడ నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఇక్బాల్, లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై కూసుమంచి తాసిల్దార్ కు బిజెపి వినతి




పాలేరు జనవరి 10(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం కేంద్రము లోని శుక్రవారం నాడు తహశీల్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ పి మురళి కి మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతుల సమస్యలు వివరించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్పందించి పరిష్కరించాలి అని కోరారు.ముఖ్యంగా ఇంకా దాదాపు 50 % మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణ మాఫీ జరగలేదు అని కావున వెంటనే భేషరతుగా రైతులకు అందరికీ పూర్తిస్థాయిలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలి.అదేవిధంగా ఇంకా ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతు భరోసా పదిహేను వేల రూపాయల ను ప్రతి రైతుకూ ప్రతి ఎకరాకు ఇవ్వాలి.అదేవిధంగా మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా కౌలు రైతులకు పన్నెండు వేల రూపాయలు మరియు రైతు కూలీలకు పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలి.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రాకారం పంటకు మద్దతు ధర ఇవ్వాలని కోరటం జరిగింది. ప్రభుత్వం వెంటనే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమం లో యువజన విభాగం మహేందర్ నాయక్, మంద చంద్ర శేఖర్ గౌడ్, బద్దం వెంకట్ రెడ్డి, దాసరి దుర్గయ్య యాదవ్, పిట్టల వేణు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ దీక్ష కు మద్దతుగా మండల కేంద్రంలో రైతు దీక్ష




పాలేరు జనవరి 10( ప్రజా కలం న్యూస్)

పాలేరు శుక్రవారం రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ కు మద్దతుగా.. శుక్రవారం మండల కేంద్రంలో సీపిఎం, తెలంగాణ రైతు సంఘంల ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వల్ల వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షేమంలో నెట్టబడుతున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి దేశంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం చేసే రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని,అలానే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలానే 46 రోజుల నుండి వ్యవసాయ పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనేరీ లో 46 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన

జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి, రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, గన్య నాయక్, పాపయ్య, బడేటి శీను, ఉపేందర్, మాధవరావు, రవి, వెంకన్న, కట్టా రంగయ్య, రాధాకృష్ణ ,వెంకటయ్య,రూప్లా నాయక్, నవీన్, సంఘీభావంగా.. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య, వీరయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యం వైపు వెళ్లాలి..

### తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి : సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు

హనుమకొండ జనవరి 10 ప్రజా కలం ప్రతినిధి విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలనితెలిపారు.శుక్రవారం భీమారంలో శివాని బాలుర కళాశాలల ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ మోటివేటర్ సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు పాల్గొని నీ గమ్యం ఎంత ఎత్తులో ఉన్నప్పటికీ, మంచి నడవడిక ఉండాలని బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలని శివాని




కళాశాల డైరెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బాలుర విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకుని,ఓడిపోతే గెలవడం నేర్చుకోవాలి చెడిపోతే ఎలా బాగుపడాలో నేర్చుకోవాలని సమాజంలో గెలుపును ఎలా పట్టుకోవాలో తెలిసిన వాడికంటే ఓటమిని ఎలా తట్టుకోవాలో తెలిసిన వాడే గొప్పవాడని అన్నారు. విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలను ఎంతగానో అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి .సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్,టీ రాజ్ కుమార్,రమేష్,మురళీధర్,ఎస్ సంతోష్ రెడ్డి,సురేష్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



జనవరి 10, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి ) సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. దీనిలో భాగంగా తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ వివరించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లి, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి, మొదటి, ద్వితీయ, త్రుతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. విద్యార్థినిలు వివిధ రకాలైన రంగులతో, గొబ్బెమ్మలతో సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులు వేయడం ఆకట్టుకుంది, పిల్లలు హరిదాసు వేషధారణతో అలరించారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగ్గులు వేయడం ఆరోగ్యానికి ఎంతోమేలు..

### - ఆదిత్య స్కూల్ ఛైర్మన్ రాజిరెడ్డి



హనుమకొండ జనవరి 10 ప్రజా కలం ప్రతినిధి

ముగ్గుల పోటీలు మేదశక్తికి దోహదపడతాయని,ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలు జరుగుతుందని రాజి రెడ్డి అన్నారు.ఎర్రగడ్డ గుట్ట ఆదిత్య స్కూల్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ ఛైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఎంతో ఉత్సాహంగా రంగవల్లుల పోటీల్లో పాల్గొని సంక్రాంతికి సంబంధించిన అన్ని విషయాలను వారి రంగవల్లులతో తీర్చిదిద్దారు.ఇలాంటి పండుగలు పాఠశాలలో నిర్వహించుకోవడం వల్ల పిల్లలలో మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి భావి తరాలకు మన భారతీయ సంస్కృతి ఆదర్శమవుతుందన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రతిభా విద్యార్థులకు అండగా గురుకులాలు

### మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్

మధిర జనవరి 10 (ప్రజా కలం న్యూస్) మధిర నిరుపేద ప్రతిభా విద్యార్థులకు గురుకులాలు అండగా నిలుస్తున్నాయని, వాటిని చక్కగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ పేర్కొన్నారు. ఈరోజు కృష్ణాపురంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, ముదిగొండ నందు పానల్ ఇన్స్పెక్షన్ సందర్భంగా టీం లీడర్ గా ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలోని టీం మెంబర్స్ గురుకుల పాఠశాలలో అమలవుతున్న లిప్ ప్రోగ్రాం, ఉపాధ్యాయుల బోధనా రికార్డులు, విద్యార్థుల ప్రగతి పత్రాలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అమలవుతున్న తీరు, విద్యార్థుల భోజన మెనూ తదితర వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పానల్ టీం చేసిన సూచనలు తప్పనిసరిగా అమలు చేస్తామని, మార్చిలో జరగబోయే 10వ తరగతి ఇంటర్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గా విచ్చేసినటువంటి మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి ఫిజికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన వివరాలు పరిశీలించగా, బి వి బి ఎన్ ఎం శర్మ తెలుగు, ఎం వరప్రసాద్ హిందీ, సంక్రాంతి శ్రీనివాసరావు ఇంగ్లీష్, మేడేపల్లి శ్రీనివాసరావు గణితం, చేడే శ్రీనివాస్ ఫిజికల్ సైన్స్, జ్ఞానేశ్వరాచారి బయాలజీ, మహమ్మద్ సుకర్ణ షరీఫ్ సోషల్ సబ్జెక్ట్స్ పరిశీలించి తగు సూచనలు అందజేయడం జరిగింది. అనంతరం పానల్ రిపోర్ట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి, ఖమ్మం కు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ టి రాములు, గురుకుల పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి చేస్తాను కానీ అవినీతికి పాల్పడను

## తనపై చేసిన ఆరోపణలు నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా ఆలేరు ఎమ్మెల్యే బిర్లాఐలయ్య......

యాదగిరిగుట్ట, జనవరి 10
( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల MPDO కార్యాలయ ప్రాంగణం లో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం రాళ్ళజనగం,ధాతర్ పల్లి మైలర్ గూడెం గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపనచేశారు. అనంతరం చిన్న కందుకూరు గ్రామంలో చెరువు కు ప్రత్యేక పూజలు నిర్వహించి PACS వ్యాపార సముదాయన్నీ ప్రారంభించి, సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వంగపల్లి గ్రామంలో PACS వ్యాపార సముదాయ భవనాన్ని ప్రారంభించారు.

ఆ తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలో మదర్సా ఉర్దూ పాఠశాలను ప్రారంభించారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన



చేసి నూతనంగా నిర్మించబోయే పీర్లగొట్టానికి ప్రత్యేక ప్రార్ధనలు చేసి శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో పదేళ్లుగా జరగాలని అభివృద్ధిని ఈ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రతి తండాకు ప్రతి గూడానికి ప్రతి గ్రామంలో రోడ్ల సౌకర్యం ఉండాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 10 కోట్ల రూపాయల నిధులు ఇవ్వగా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు ప్రారంభించుకుంటున్నామని అన్నారు.

ఈ ప్రజా పాలన ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు పెద్దపీట వేసిన ఘనత ఈ ప్రభుత్వం కి దక్కుతుందని ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పదేళ్లలో ఎన్నో రోజులుగా వేచి చూస్తున్నా వారికి రేషన్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వబోతున్నామన్నారు. మన నియోజకవర్గ చుట్టూ నీళ్లు ఉన్నా మన నియోజకవర్గానికి గత ప్రభుత్వం గత పాలకులు నీళ్లు తీసుకుని రాలేదని కానీ ఈ ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి గారి, సహకారంతో ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన చెరువులకు వాగులకు నీళ్లు అందించామని తెలిపారు.. రైతులకు ప్రతి గ్రామానికి నీళ్లు అందించాలనే సంకల్పంతో సొంత నిధులతో పోటీలు నిర్మాణం చేసి గొలుసుకట్టు చెరువుల ద్వారా నీళ్లను అందించామన్నారు. గతంలో ఒక్క చెరువు నింపని వారు ఇప్పుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇదే సందర్భంలో యాదగిరిగుట్ట మండలానికి చెందిన మీడియా మిత్రులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి పై వచ్చిన ఆరోపణలు పై వివరణ కోరారు దీంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. గొంగిడి సునీతకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ విసిరారు. ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అన్నారు. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని అడిగారు. గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారన్నారు..బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు పేరు మార్చినరన్నారు.

కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదన్నారు. బీర్ల అయిలయ్య బినామీలు ఎవరో నిరూపించల్లన్నారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నరు. కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించామన్నారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని,ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదన్నారు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించలన్నారు. వెంటనే సవాల్ స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని,అభివృద్దే తప్ప అవినీతికి పాల్పడనన్నారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. ఆస్పత్రికి రెఫర్ చేస్తా అని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, చీర శ్రీశైలం, కానుగు బాలరాజ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బత్తిని కృష్ణ,నందు గౌడ్, బత్తిని రాజు,కాల్నే భాస్కర్, హేమెందర్, చుక్కల నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ముగ్గుల పోటీల నిర్వహణ

**నేలకొండపల్లి,కూసుమంచి మండలాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**

**గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి**



పాలేరు జనవరి 10 (ప్రజా కలం న్యూస్) పాలేరు తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి హాజరయ్యారు. ముగ్గులు పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి సతీమణి మాధురి పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారన్నారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రతి ఒక్కరూ సంతోషం గా జరుపుకోవాలని ఆమె అన్నారు.

# పాలేరు నియోజకవర్గ నూతన ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ లకి శుభాకాంక్షలు

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



పాలేరు జనవరి 10( ప్రజా కలం న్యూస్) పాలేరు నీయోజకవర్గ అత్మ కమిటీ చైర్మెన్ గా ఎన్నికైన శ్రీ చావా శివరామకృష్ణ కి అలాగే ఖమ్మం రూరల్ మండలం నుండి ఎన్నికైన ఆత్మ కమిటీ డైరెక్టర్లు నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,కొంపల్లి. మహేష్,శ్రీదేవి,రానేరు.మురళీ,వెంకట్ రెడ్డి, ప్రత్యేక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉభయ జిల్లాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పర్యటన

**- రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



పాలేరు జనవరి 10 (ప్రజా కలం న్యూస్) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శనివారం పర్యటించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. తొలుత ఉదయం 10గంటలకు దమ్మపేట మండలం కట్కూర్ లో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు పూసుకుంట గ్రామంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కు హాజరవుతారు. ఆ తర్వాత.. గ్రామస్తులు, ఆయిల్ ఫామ్ రైతులతో సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3గంటలకు రఘునాధపాలెం మండలం మంచుకొండ లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటల నుంచి ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయం లో అందుబాటులో ఉంటారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను, శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటన వెలువడింది.



# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

భూదాన్ పోచంపల్లి :జనవరి 10,( ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి పండగ సందర్భంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవ్వేత్తంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బాల బాలికలు విద్యార్థిని విద్యార్థులు గాలిపటాలతో సంప్రదాయ ఆటలతో పల్లెటూరి పండుగను కనులకు కట్టినట్టుగా గొబ్బిళ్ళలతో హరిదాసుల వేషధారణలో సాంస్కృతిక ప్రశ్నలతో అలరించారు. స్కూల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు కృష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం బహు మతులు అందజేశారు .సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లుగా కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భోగి మంటలతో అందరూ చక్కటి చదువులలో వారి జీవితంలో వెలుగు నింపుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు అన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి స్వాతి అకౌంట్స్ మేనేజర్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి)మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

## -రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

భూదాన్ పోచంపల్లి: జనవరి 10,
( ప్రజా కలం ప్రతినిధి)

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని ఎస్ ఎస్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ పోచంపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించడం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ....దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాల ను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు




మరియు ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుంది మరియు విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుంది.

ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకుల నాణ్యతను భారీగా తగ్గించడం మరియు రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి 100% వెయిటేజీని ఇస్తుంది మరియు అకడమిక్ అర్హత, పరిశోధన ప్రచురణలు మరియు బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదు ఇది అత్యాధునిక పరిశోధన నుండి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ఘాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుంది

అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్లు సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో నూతన విద్య విధానం తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్యాయం చేయడమే కాకుండా, కొత్త యూనివర్సిటీలలో మరో కుట్రకు తెరలేపిన కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని, అదేవిధంగా విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం,జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,మాజీ జిల్లా నాయకులు మధు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,భవాని శంకర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదినం తో ఉద్దమర్రి గ్రామంలో పోటెత్తిన భక్తులు

**-ఉత్తర ద్వారం ద్వార కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన వేలాది మంది భక్తులు**



**శామీర్ పేట / జనవరి 10**
**(ప్రజా కలం ప్రతినిధి ) :**

ముక్కోటి ఏకాదశి(వైకుంఠ) పర్వదినం సందర్భంగా శుక్రవారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వేలాదిగా భక్తజనం ఉత్తర ద్వారం గుండా భక్తి శ్రద్ధలతో దర్శించుకొని తరించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దమర్రి గ్రామంలో శ్రీ విష్ణు శివాలయంలో భక్తులతో కిటకిటలాడాయి.

వేలాది మంది భక్తులతో బారులు తీరింది. ఉదయం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వేల మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి ఎంతో భక్తిశ్రద్దలతో ఉత్తర ద్వారం ద్వార శ్రీ విష్ణు శివాలయంలోకి ప్రవేశించి కలియుగదైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని అర్చన, ప్రత్యేక పూజలను చేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాలతో భక్తులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, స్వామివారిని కొలుస్తు ముక్కోటి పర్వదినం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, భజన బృందం భక్తులు, అయ్యప్ప సేవా సమితి తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు

భూదాన్ పోచంపల్లి: జనవరి 10,(ప్రజా కలం ప్రతినిధి: )

పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకల్లో భాగంగా భక్తులు ఉత్తర ద్వారం గుండా దేవతామూర్తులను దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రచారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.

# శబరిమల కు బయలుదేరిన ఉద్దమర్రి గ్రామ స్వాములు

శామీర్ పేట / జనవరి 10 (ప్రజా కలం ప్రతినిధి ):

అయ్యప్పస్వామి నామస్మరణతో ఉద్దమర్రి గ్రామం మారు మోగింది. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలోని సుమారు 15 మంది అయ్యప్ప మాలధారణ స్వాములు ఆంజనేయస్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. సత్యం గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని భక్తిశ్రద్ధలతో శబరిమలకు కరుణాకర్ గురు స్వామి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఇరుముడి కడుతున్నంతసేపు ఆంజనేయస్వామి ఆలయం అయ్యప్ప నామస్మరణతో దద్దరిల్లింది. స్వాములు శబరిమలకు తరలి వెళ్తుండడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఇరుముడి కట్టుకునే వరకు




ఆ ప్రాంతం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శ్రీరామ భజన బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి సందర్బంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఇబ్రహీంపట్నం,జనవరి10(ప్రజా కలం ):

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పురాతనమైన స్వయంభూ ఆది మహావిష్ణు దేవస్థానం దేవలమ్మ నాగారం గ్రామం చౌటుప్పల్ మండలం తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు,దేవాలయ రాజగోపుర శిఖర ప్రతిష్టపన మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

## ఈనెల 12న జీవదాన హైస్కూల్లో ముగ్గుల పోటీలు

### - తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే ఎస్ బి

ఎల్లారెడ్డి జనవరి 10 ప్రజా కలం ప్రతినిధి : ఈ నెల 12న ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పట్టణంలోని జీవదాన్ హైస్కూల్లో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఈ పోటీలను ఎల్లారెడ్డి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వాళ్లకు మొదటి బహుమతి ఐదు తులాల వెండి, రెండవ బహుమతి మూడు తులాల వెండి, మూడవ బహుమతి రైస్ కుక్కర్, నాలుగోవా బహుమతి గ్లాండర్ మిక్సీ, ఐదవ బహుమతి ఎలక్ట్రానిక్ వాటర్ హీటర్ విజేతలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.




## వరిలో తడి, పొడి సాగుపై రైతులకు అవగాహన..

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 10:

వేల్పూర్ మండలం మోతే గ్రామంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరిలో తడి, పొడి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి షబ్బీర్ రైతులకు అవగాహన కల్పించి, మాట్లాడారు. నీటిని ఆదా చేసుకునే ఈ పద్ధతిని రైతులు అలవర్చుకుంటే బాగుంటుందని తెలిపారు. వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్ట దశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదన్నారు. ఈ సమయంలో తడి, పొడి విధానం పాటించాలని రైతులకు సూచించారు. దీనివల్ల నీరు వృధా అవ్వకుండా యాసంగిలో చివరి దశకు నీరు పొలానికి అందించవచ్చు అన్నారు. ఈ పద్ధతిని పాటిస్తే దోమపోటును కూడా నివారించవచ్చున్నారు. తద్వారా వరి సాగులో అధిక దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ చింత శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు మహేందర్, సన్నుత్నా, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## యువకుడిని అభినందించిన అయ్యప్ప స్వాములు

ఇబ్రహీంపట్నం, జనవరి 10, (ప్రజా కలం ):

యాచారం మండల పరిధిలోని తాడిపర్తి, కుర్మిద్ద గ్రామములో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమంలో కుర్మిద్ద గ్రామానికీ చెందిన యువకుడు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంతం మధు యాదవ్ తన సొంతంగా రెండు గ్రామాలలో 29 వేల రూపాయలతో పంచామృతం దాత అయ్యారు. ఇక ముందు ముందు కూడా తన సహాయ సహకారాలు మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తానని అన్నారు.. అనంతరం ఆయా గ్రామ ప్రజలు, అయ్యప్ప గురు స్వాములు అంజన్ రెడ్డి, సతీష్ గుప్తా పంతం మధు యాదవును అభినందిస్తూ శాలువాతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 461 గ్రాముల గంజాయి పట్టివేత



నిజామాబాద్ జనవరి 10:
(ప్రజా కలం ప్రతినిధి)

ఐదు సెల్ ఫోన్లు రెండు మోటార్ సైకిల్ ఒక కారు లను,18 ఖాళీ ప్లాస్టిక్ కవర్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో 461 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు నిజామాబాద్ నగర సిఐ శ్రీనివాస్ రాజ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ నగర సీఐ శ్రీనివాసరాజ్ మాట్లాడుతూ.. విశ్వసనీయమైన సమాచారం మేరకు అధికారుల పర్యవేక్షణలో నాల్గవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తన టీం తో వినాయక నగర్ లో ఒక ఇంటిపై దాడి చేసి నలుగురు వ్యక్తులు ఆకాష్, రోహిత్ కుమార్, శివరానా రామతేజ్ రెడ్డి, రాకేష్ ఇంకా ఒక మైనర్ బాలుడు లను పట్టుకుని వారి వద్ద నుండి మొత్తం 461 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని వారి ఉపయోగించిన ఐదు సెల్ ఫోన్లు రెండు మోటార్ సైకిల్ ఒక కారు లను, గంజాయి ప్యాకింగ్ చేయటానికి ఉపయోగించే 18 ఖాళీ ప్లాస్టిక్ కవర్స్ ను పంచనామ నిర్వహించి సీజ్ చేసి, స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి 10.1.25 న ఐదుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిజామాబాద్ లో ఎవరైనా డ్రగ్స్ కార్యకలాపాలు నిర్వహించినట్లయితే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. వీటిని అరి కట్టడానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గట్టి నిరంతర నిఘా పెడుతున్నట్లు తెలిపారు. ప్రజల సహకారం తో గంజాయి భూతం నిర్మూలన కు కృషి చేస్తాం. ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, ఏమైనా సమాచారం వుంటే తమకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

సమాచారం అందించిన వారి వివరాలు గోవ్యంగా ఉంచుతామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికల పైన, కాలేజి యాజమాన్యం తమ విద్యార్థుల కదలికల పైన దృష్టి సారించి దుర్వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పా పూజ భక్తి,శ్రద్ధ, క్రమశిక్షణకు ప్రతీక



నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 10:

నిజామాబాద్ గంగస్థాన్ ఫేస్ 1 లో అయ్యప్ప పూజను రాహుల్ స్వామి గృహం లో శనివారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మెట్ల పూజను కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో జరిపారు.గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం చేశారు.అయ్యప్ప స్వామి కోసం ప్రత్యేక నైవేద్యాలు తయారుచేసి పూజా అనంతరం అన్నప్రసాదాన్ని అందించారు. అయ్యప్ప పూజలో భక్తి మాత్రమే కాకుండా,నియమ నిబంధనలు పాటించడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.స్వామియే శరణం అయ్యప్ప కార్తీకమాసం నుంచి మకర సంక్రాంతి వరకు శబరి గిరుల్లో శివకేశవుల తనయుడైన అయ్యప్ప స్వామి మణికంఠుడు మాల ధరించి 41 రోజులపాటు కఠినమైన నియమ నిష్టలు, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్షను కొనసాగిస్తారు.అయ్యప్ప దీక్షను మణిమాలతో ప్రారంభిస్తారు.

అయ్యప్ప పడిపూజ: పడిపూజకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. పడి అంటే పదు నెట్టం బడి పూజ అని దీనిలో భాగంగా అయ్యప్ప స్వామి సన్నిధానంతో పాటు 18 మెట్లు ఏర్పాటు చేసి పదు నెట్టంబడి పూజ చేయడమే అయ్యప్ప స్వామికి అసలు పూజకు అర్థం. ఈ పూజ అంటే అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమని, ఈ పడిపూజలో స్వాములు తన్మయత్వంలో అయ్యప్ప స్వామి శరణు వేడుకుంటారు.హారతి ఇచ్చేటప్పుడు కనుల పండుగగా ఉంటుందని స్వాములు తెలిపారు. అన్ని జన్మలో కెల్లా శ్రేష్టమైన మానవ జన్మలో ధర్మానికి అనుగుణంగా నడుచుకోవాలని గురుస్వామి అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కున అందజేసిన బీజేపీ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి



హైదరాబాద్:10 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) బీజేపీ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. రామంతపూర్ వెంకట సాయి నగర్( సాయి కృష్ణానగర్), చెందిన మధ్య బోయిన జ్యోతి భర్త శివ'కు,42,000 బాలకృష్ణ నగర్ కు చెందిన మానస తండ్రి కి ,29,000 /- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి గారు అందజేశారు. ఈ సందర్భంగా ఏ వి ఎన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఏ విజయేందర్ రెడ్డి, మధ్య బోయిన ఐలేష్ యాదవ్, రమేష్, రాజు, మధ్య బోయిన శివ యాదవ్, ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, అశోక్ నవీన్, తదితరులు పాల్గొన్నారు,



## వాటర్ ట్యాంకు లీకేజీ పునరుద్ధరణ

ఇబ్రహీంపట్నం/జనవరి 10,(ప్రజా కలం )

యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఒకటవ వార్డులో వాటర్ ట్యాంక్ లీకై ఇబ్బందులు పడుతుండడంతో చెల్లి దేవేందర్, బెల్లీ ఇంద్రమ్మ మహిళలు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్య విన్న వెంటనే శ్రీనివాస్ రూ. 5వేలతో లీకేజి మరమ్మతులు చేయించారు. వారి సమస్యలు పరిష్కరించిన శ్రీనివాస్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానని, పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు అంజయ్య, ఐతగోని సత్యనారాయణ, చౌదర్పల్లి శేఖర్, చౌదర్పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ క్రీడాకారులకు క్రీడా దుస్తుల వితరణ..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 10:

కమ్మర్ పల్లి మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన నల్ల గంగాధర్ క్రీడా దుస్తులను వితరణ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి



చెందిన పలువురు క్రీడాకారులకు ఆయన క్రీడ దుస్తులను అందించారు.జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం ఊట్పల్లిలో జరుగుతున్న ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వాలీబాల్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న గ్రామానికి చెందిన క్రీడాకారులకు నల్ల గంగాధర్ క్రీడా దుస్తులను వితరణ చేశారు.ఈ సందర్భంగా దాత నల్ల గంగాధర్ మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వాలీబాల్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న గ్రామానికి చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. జిల్లా స్థాయి క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం ద్వారా కోనాపూర్ గ్రామ ఖ్యాతిని నిలబెట్టాలని గంగాధర్ ఆకాంక్షించారు. క్రీడా దుస్తులు వితరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులు గంగాధర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండు

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 10:

ఆర్మూర్ పట్టణ బస్ స్టేషన్ శుక్రవారం ప్రయాణికులతో రద్దీగా



మారింది. సంక్రాంతి పండుగను తమ కుటుంబ సభ్యులతో జరుపుకునేందుకు పట్టణాల నుండి పల్లెలకు పయనం అవుతున్నారు. ప్రధానంగా నిజామాబాద్ %–% నిర్మల్, నిజామాబాద్ %–% మెట్ పల్లి– కోరుట్ల– జగిత్యాల–కరీంనగర్– వరంగల్ మార్గాల్లో రద్దీ నెలకొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## గండి మాసానిపేట పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఎల్లారెడ్డి జనవరి 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో గల గండిమాసానిపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయుల వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులతో రంగవల్లులు వేయించి, గాలిపటాలు ఎగురవేయించడం జరిగిందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పడం జరుగుతుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈ సంబరాలు నిర్వహించిన ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయుల వెంకటయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.





## బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెప్యాల వెంకట్ రెడ్డి

గజ్వేల్:10 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గజ్వేల్ పట్టణ చెప్యాల వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నేతలు అందరితో కలిసి, సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మెదక్ పార్లమెంట్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నాయకుల అందరికీ మరియు గజ్వేల్ పట్టణ బిజెపి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్వామి, వెంకటేశ్ చారి, వెన్నెల స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు

## కింగ్ స్టన్ బి ఎడ్ డీఎడ్ కళాశాలలో రంగోళి ఉత్సవం

### -ప్రిన్సిపాల్ సి హెచ్.అనంతరెడ్డి



**సిద్దిపేట:10 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)**

సిద్దిపేట పొన్నాల శివారులో కింగ్ స్టన్ కళాశాలలో శుక్రవారం రోజున సంక్రాంతి పండుగ సందర్భంగా రంగోళి కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్.అనంతరెడ్డి, అధ్యాపక బృందం జి.జైపాల్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, కె.లక్ష్మణా చారి, విజయ, జి.శ్రీనివాస్ రెడ్డి లు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కుర్మిద్దలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుమూడి పూజ

ఇబ్రహీంపట్నం,జనవరి 10, (ప్రజా కలం ):

యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలైకు బయలుదేరారు. స్థానిక సోమలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఉన్న అయ్యప్ప స్వాముల సన్నిధానం వద్ద ఎర్పాటు చేసిన ఇరుముడి పూజ మండపంలో గురుస్వాములు కేశవ గురుస్వామి, అంజన్ రెడ్డి, సతీష్ గుప్తా గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. జంగిరెడ్డి గురుస్వామి కళాబృందం ఆటపాటలతో ప్రాంగణమంతా ఒక్కసారిగా దద్దరిల్లింది.. పలు రకాల వేషధారణలో వచ్చిన కళాకారులతో శివసత్తులు దర్శనమిచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాధ్య సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, గురు స్వాములు అంజన్ రెడ్డి, సతీష్ గుప్తా, అయ్యప్ప స్వాములు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### - అందంగా రంగవల్లులు వేసిన విద్యార్థినిలు
### గాలిపటాలు ఎగురవేసిన విద్యార్థులు

ఎల్లారెడ్డి జనవరి 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్లో శుక్రవారం ముందస్తు





ంక్రాంతి సంబరాలను ర్వహించినట్లు ప్రిన్సిపల్ నిల్ జోషి తెలిపారు. ఈ ందర్భంగా విద్యార్థులు నూతన స్త్రాలు ధరించి, పాఠశాల వరణలో అందమైన ంగవల్లులు వేసి, ాలిపటాలను ఎగురవేసి నందంగా గడిపారు. నంతరం ప్రిన్సిపల్ అనిల్ ోషి మాట్లాడుతూ విద్యార్థులకు ంక్రాంతి పండుగ విశిష్టత ురించి అవగాహన కల్పించా ున్నారు. ప్రతి సంవత్సరం ంక్రాంతి పండుగ ముందస్తు ంబరాలు పాఠశాలలో ర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ాఠశాల ఉపాధ్యాయులు, ఉ ాధ్యాయి నిలు, విద్యార్థులు, ాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## పాములపర్తిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

### - ఉత్తర ద్వారంలో శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం
### -ఘనంగా స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు

గజ్వేల్ నియోజకవర్గం:10 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారంలో స్వామివారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి పల్లకి సేవ ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరామ్ జయరామ్ జై జై రామ్, హరినామ సంకీర్తనలతో, భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు.

ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకుంటుంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన భక్తులు అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు పెద్దలు స్వామి వారి పల్లకి సేవలో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు హరిపంతులు, ఆలయ పురహితులు దేశాయి రాజశేఖర్ శర్మ, గ్రామ పురోహితులు



తిగుళ్ల సనాతన సారధి శర్మ, శ్రీనివాస్ శర్మ, తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మురికి శ్యాంసుందర్ రావు, బేతి నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బెల్దే కృష్ణమూర్తి, అర్థం లక్ష్మణ్, బెల్దే నాగేందర్, కాచం శ్రీనివాస్, ఆంజనేయులు, బేతి కిష్టారెడ్డి, రాములు స్వామి, రాజేష్ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రవి, బాలకృష్ణ గౌడ్, దుర్గాప్రసాద్, గంధాల రాములు, సోమ వెంకటేశం, ఎడెల్లి మల్లేశం, నాగరాజు, నర్సింగరావు, వెంకటేష్, నరేష్, జర్నలిస్టు దొడ్డాచారి, తాలకొక్కుల ప్రభాకర్, స్వామి గౌడ్ అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న..

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 10 :

భీంగల్ రూరల్ శుక్రవారం రోజున భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రత్యేక తనిఖీ అధికారి దాసరి ఒడ్డెన్న కళాశాలను సందర్శించి తనిఖీ చేశారు. వారు ప్రత్యేకంగా అన్ని తరగతి గదులను తనిఖీ చేస్తూ విద్యార్థుల నుండి అనేక ప్రశ్నలకు సమాధానాలను రాబట్టి వారి ఉత్తీర్ణతకు కావలసిన అన్ని రకాల సూచనలను విద్యార్థులకు అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డితో పాటు అధ్యాపక బృందంతో చిన్నపాటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రతి గ్రూపు అధ్యాపకులను విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతం పెంచటంకోసము మీరు యాక్షన్ ప్లాన్ కు



సంబంధించిన అంశాలను ఎలా అమలు చేస్తున్నారో ప్రశ్నించి పలు రకాల సమాధానాలను రాబట్టినారు. అంతేకాకుండా మార్చ్ లో జరిగే ఐ.పి.ఈ. పరీక్షలలో అనుకున్న దానికంటే ఎక్కువగా ఉత్తీర్ణశాతము రావాలని ఉత్తీర్ణతా శాతం ఎలా పెంచాలో కూడా పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ప్రాక్టికల్ కు సంబంధించిన అన్ని రకాల విషయాలపై సైన్స్ అధ్యాపకులను ప్రశ్నించి, వారి వద్ద నుండి సమాధానాలను రాబట్టుకున్నారు. కళాశాలకు రాని విద్యార్థులను కళాశాలకు రప్పించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సూచించారు విద్యార్థుల యొక్క ఉత్తీర్ణతశాతం తక్కువగా వచ్చినట్లయితే బోర్డు అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. అనంతరము కళాశాల విద్యార్థుల రిజిస్టర్ లను మరియు టీచింగ్ డైరీలను తనిఖీ చేసి వెళ్లారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాలను తనిఖీ చేసిన దాసరి ఒడ్డెన్న,కళాశాల ప్రిన్సిపల్ జయపాల్ రెడ్డి మరియు అధ్యాపక బృందము పాల్గొన్నారు.

## రాయపోల్ పాఠశాలలో ఘనంగా మాక్ పోలింగ్

### విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలి
### నిజమైన ఎన్నికలను మరిపించేలా విద్యార్థుల ప్రదర్శన
### సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట జిల్లా జనవరి 10. ప్రజాకలం ప్రతినిధి**

స్థానిక మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ నందు నమూనా గ్రామపంచాయతీ (మాక్ పంచాయతీ ఎలక్షన్స్) ఎన్నికలు, గ్రామ సభను చక్కగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాసరెడ్డి, రాయపోలు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి హాజరై విద్యార్థుల ప్రదర్శనను పరిశీలించి విద్యార్థులు భావి భారత నిర్మాతలు మంచి పౌరులుగా ఎదగాలని అవినీతి లేని భారతాన్ని నిర్మించాలని మంచి ఉద్యోగాల్లో రాజకీయ రంగాల్లో రాణించాలని డీఈవో శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిజమైన ఎన్నికలను మరిపించేలా పిల్లల ప్రదర్శన ఉందని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు పల్లెలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు అన్న గాంధీ మాటలను నిజం చేయాలంటే ప్రలోభాలకు లొంగని రాజకీయాలు రావాలి అని కోరుకున్నారు. విద్యార్థులందరూ మీ తల్లిదండ్రులకు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి మంచి




నాయకులను ఎన్నుకొని గ్రామాన్ని బాగు చేసుకోవాలని తెలియజేశారు. ఈ మాక్ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా జస్వంత్, ఉప సర్పంచ్ నిఖిలేష్, గ్రామ కార్యదర్శి జే.వైష్ణవి, వార్డు సభ్యులుగా రఘు, గోవర్ధన్, సౌమ్య, జస్వంత్, జయరాజు, రేణుక, ధనుష్, ధ్రువక్షిత్, జస్వంత్, నిఖిలేష్, ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సావిత్రి, నర్సింగరావు, ఏఏపిసి చైర్ పర్సన్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్



మల్కాజిగిరి,జనవరి10,(ప్రజా కలం ప్రతినిధి)

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా న్యూ మీర్జాలగూడ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం

కమలాపూర్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోగల కమలాపూర్, గూడూరు, వంగపల్లి, దేశరాజు పల్లి గ్రామాలలో ఏజీయల్ ఫీడర్ లో సబ్ స్టేషన్ మెయింటేనెన్స్, కొన్ని మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, అందుకు విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా సామి ని దర్శించుకున్న పలువురు ప్రముఖులు భక్తులు

మల్కాజిగిరి,జనవరి10, (ప్రజా కలం ప్రతినిధి)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయములో ఉత్తర ధార దర్శనానికి భక్తులు వేలాదిగా దర్శనానికి తరలి వచ్చారు. ఉదయము నాలుగు గంటల నుండి పెద్ద ఎత్తున భక్తులు క్యూలైన్లో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు.మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కార్పొరేటర్లు జిహెచ్ఎంసి అధికారులు పోలీసు అధికారులు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ ఆలయ కమిటీ ఈవో దర్శనానికి కావలసిన ఏర్పాట్లను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారని ఈరోజు స్వామివారిని దర్శించుకుంటే పాపాలన్నీ తొలగిపోతాయని, భక్తులే కాకుండా ముక్కోటి దేవతలు కూడా స్వామివారిని ఈ రోజు దర్శించుకుంటారని చెప్పారు.ఆనంద్ బాగ్ ప్రాంతమంతా కూడా గోవింద నామ స్మరణంతో కోలాహలంగా మారుమోగుతోంది అని చెప్పారు.





## మదర్ సాహెబ్ దయ అందరిపై ఉండాలి

### -మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్

ఇబ్రహీంపట్నం,జనవరి10(ప్రజా కలం ):

తూలేకలాన్(పెత్తుల్లా) గ్రామంలో మదర్ సాహెబ్ దర్గా ఉడుసు ఉత్సవాలు ముస్లిం సోదరులు కాషా పాష హమీడ్ ఇబ్రహీం నజీర్ మదర్ రహీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉడుసు ఉత్సవాల్లో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ పాల్గొని ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఏటా ముస్లిం సోదరులు ఉడుసు జాతర నిర్వహించడం సంతోష కరమైన విషయం అని అదే విధంగా ఆ అల్లా మదర్ సాహెబ్ దయ వల్ల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమయానికి పడాలని యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కన్నారెడ్డి,కిషన్ రెడ్డి,బోడ మహేందర్,వెంకట్ రెడ్డి దాసు,పండు,చింటు,కిరణ్ శివ,యాదయ్య,పండు రాములు,ఐలయ్య,శివ సాయి,మహేష్ సాయి,మహేష్,బిమా మహేష్ సిద్దు శ్రీకాంత్ దిలీప్,వంశి,శ్రీశాంత్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ముగ్గుల పోటీలలో అలరించిన విద్యార్థినిలు

కూకట్ పల్లి, జనవరి 10, ప్రజా కలం ప్రతినిధి:

సంక్రాంతి సందర్బంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీలోని



మండల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థినిలు చూడ చక్కని ముగ్గులతో అలరించారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వరరావు లు బహుమతులు అందజేశారు.

## విద్యార్థులకు కథల రూపంలో పాఠాలు బోధించాలి-ఎంఈవో భాస్కర్ రెడ్డి

నాగిరెడ్డిపేట్ జనవరి10ప్రజాకలం

విద్యార్థులకు కథల రూపంలో పాఠాలు బోధిస్తే విద్యార్థులు త్వరగా అవగాహన



చేసుకుంటారని ఎంఈవో భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ని స్థాన్ ఫోర్డ్ ప్రయివేట్ పాఠశాల ను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సలహాలు సూచించారు. విద్యార్థులను దండించారదని, ఒత్తిడి లేకుండ పాఠాలు బోధించాలి,నైతిక విలువలు నేర్పించాలి,కథల రూపంలో బోధించాలి అని సూచించారు. ముఖ్యంగా మత పరమైన విషయాలు రుద్దకూడదని హెచ్చరించారు.

## భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి ఆలయాలకు పోటెత్తిన భక్తులు.

నాగిరెడ్డిపేట్ జనవరి10ప్రజాకలం

ముక్కోటి ఏకాదశి పర్వ దినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి ఏకాదశి పవిత్రమైన ఈ పండుగ రోజున ఉత్తర ద్వారం నుంచి స్వామిని



దర్శించుకుంటే ఎంతో పుణ్యమని భక్తుల విశ్వాసం. తద్వారా స్వామివారిని దర్శించుకుంటే పాపాలు పటాపంచలు అవుతాయని పెద్దలు చెబుతారు.ఎంతో పవిత్రమైన ఈ రోజున ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి,అక్కంపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మాలుతుమ్మెద వెంకటేశ్వర స్వామి ఆలయం, చీనూర్ లోని వేణుగోపాల స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోపాల్ పెట్ లోని వేణుగోపాల స్వామిని పల్లకిలో పల్లకి సేవ చేశారు.ఈ సందర్బంగా మహిళలు స్వామివారి కి మంగళ హారతులతో స్వామివారికి సమర్పించి వేడుకున్నారు.చీనూర్ వేణుగోపాల స్వామి అలయం లో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.సాయంత్రము పల్లకి సేవ కార్యక్రమం చేశారు.అక్కం పల్లి, మరియు మాలుతుమ్మెద గ్రామాల్లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామిని దర్శించుకున్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### -సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య

ఇబ్రహీంపట్నం,జనవరి10(ప్రజా కలం ):

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేల వేతనం నిర్ణయించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ల ముందు ధర్నా చేయాలని పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అందుబాటులో లేకపోవడం తో గేటుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా గ్రామాల్లో ప్రజలకు సేవ చేస్తున్న ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం లేదన్నారు. గర్భిణీలు,బాలింతలు, షుగర్, బిపి వంటి వ్యాధులతో బాధపడుతున్న



రోగులకు వైద్య సహాయం చేస్తున్న ఆశ వర్కర్లకు ఎలాంటి ఆధారం లేదన్నారు. ఆశాలు గతంలో చేసిన పోరాటాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000/-లు హామీని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఆశాలకు ఫిక్స్డ్ వేతనానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. అధికారం కొచ్చి సంవత్సరం గడుస్తున్నా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలి.గతంలో 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామన్న హామీని అమలు చేయాలి.ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆశాలు తమ సమస్యల గురించి క్యాంప్ ఆఫీస్ కి వస్తే అందుబాటులో లేకపోవడం బాధాకరం మన్నారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాలు ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000/-లు నిర్ణయించి పీఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుగ్గ రాములు,చందు నాయక్,ఎల్లేశ, యాదగిరి, ఆశా వర్కర్స్ మన్నెమ్మ, సుకన్య,లావణ్య, నాగమణి,చంద్రకళ, మరియమ్మ,విజయ, సరూప, శోభ,యాదమ్మ, అలివేలు, జంగమ్మ,భాగ్య, సునీత,రాణి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



గజ్వేల్:10 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర పార్ట్ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మార్కంటి ఎగొండ, గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, పంజా బాలయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కి మెమోరాణం ఇవ్వడం జరిగింది. ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రకారం ఎటువంటి అంశాలు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ పూర్తి చేయాలి ఎకరాకు 15000 రూపాయలు రైతు భరోసా విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు చెల్లించాలి. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ మండల కిసాన్ మోర్చా పంజా బాలయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి, మహిళా మెద మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు మంతూరి మమత, భక్తమాల మోర్చా జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయని సందీప్, మైస విజయ్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, కిసాన్ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు గుంటూరు రమేష్ , స్వరోజి, బీజేపీ నాయకులు బీనమైన ప్రభాకర్, బాలకోటి, గజ్వేల్ పట్టణ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ సాయి గౌడ్ అనిల్ బజరంగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యులను ఆదుకోవడమే ఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

### - ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.



గజ్వేల్:10 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి)

అనాథలు, అభాగ్యులకు మానవత్వంతో ఆదుకొని తమ వంతు సహాయం చేస్తూ భవిష్యత్తు పై భరోసాను కల్పించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో తల్లి మరణించి తండ్రి మతిస్థిమితం కోల్పోయిన ముగ్గురు పిల్లలకు నిత్యావసర సరుకులు, బట్టలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం దర్శనం నాగమణి, నర్సింలు దంపతులకు రాజేందర్, హరికృష్ణ,చందు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

భార్య భర్తలు రోజు వారి కూలీ చేసుకుంటూ బ్రతుకుతుందేవారు. పది రోజుల క్రితం అనారోగ్యంతో నాగమణి అస్వస్థకు గురై ఆరు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రిలో మరణించడం చాలా బాధాకరం. నాగమణి భర్త నర్సింలు మతిస్థిమితం కోల్పోయి నాగమణి అంత్యక్రియలు కూడా పాల్గొనకుండా ఎక్కడికో వెళ్లిపోయడు. గురువారమే గ్రామస్తులు ఇంటికి తీసుకొచ్చారు. అతనికి భార్య మరణించిన విషయం కూడా తెలియకపోవడం ఎంతో విషాదకరం.

వీరిది కడుపేదరిక కుటుంబం కావడంతో నాగమణి అంత్యక్రియలు గ్రామస్తులు చాందాలు వేసుకొని నిర్వహించారు. వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. కనీసం నివాసం ఉండే ఇళ్లు కూడా శిధిలావస్థలో అధ్వానంగా ఉంది. కాబట్టి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా మా వంతు సహాయం అందజేయడం జరిగిందని ఈ ముగ్గురు అబ్బాయిలను ఆదుకోవడానికి మానవతవాదులు, ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్ట్ మన్నె గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు బాకి నర్సింలు,బాకీ బాలేష్,పిట్ల స్వామి, గ్రామస్తులు స్రవంతి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బంజర తండా ప్రాథమిక పాఠశాల పిల్లలకు షూ ,సాక్స్ వితరణ




నాగిరెడ్డిపేట్ జనవరి10ప్రజాకలం

నాగిరెడ్డి పెట్ మండలం లోని బంజారా తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన పబ్బ బాలాజీ గుప్తా దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి సుమారు ఎనిమిది వేల రూపాయలతో విద్యార్థిని విద్యార్థులకు షూ, సాక్స్,ను శుక్రవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నునుగొండ సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా పిల్లలకు అందించారు

అనంతరం పబ్బ బాలాజీ గుప్తా మాట్లాడుతూ గతించిన తమ తల్లిదండ్రులైన పబ్బ వరలక్ష్మి, శంకరయ్య గుప్త జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేద విద్యార్థిని విద్యార్థులకు తమ తల్లిదండ్రుల పేరిట తోచినంతలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ సంవత్సరం నాగిరెడ్డిపేట మండలంలోని బంజారా తాండ డిఎన్టి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పబ్బ బాలాజీ గుప్తా దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అందించామని తెలిపారు అందుకు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తు ప్రతి సంవత్సరం ఇలాగే అందించే విధంగా మీ తల్లిదండ్రుల ఆశిస్సూ మీకు ఎల్లవేళలా ఉంటాయని దీవించారు

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్



కూకట్ పల్లి, జనవరి 10, ప్రజా కలం ప్రతినిధి:

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి గ్రామం లోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, మరియు వివేకానంద నగర్ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులతో కలిసి పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా జరిన స్వామి వారి ఊరేగింపు లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



## గౌరెల్లి గ్రామంలో సీసీ రోడ్లు వీధి దీపాలు వెయ్యాలి.

ఇబ్రహీంపట్నం,జనవరి10(ప్రజా కలం ):

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ,గౌరెల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీ 1998 లో వెంచర్ ఏర్పాటు చేశారని ఇది ఓఆర్ ఆర్ కి కిలోమీటర్ దూరంలో ఉండి కూడా అభివృద్ధికి నోచుకోలేదని దాదాపు ఆ వెంచర్ వేసి 30 సంవత్సరాలు దగ్గరకు వస్తున్నా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు చాల ఇబ్బందులకు గురవుతున్నారని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ఛైర్మన్ పండుగుల జయశ్రీ రాజు కి తమ ఊరి కాలనీ లో సీసీ రోడ్లు, డ్రైనేజీ,వీధి దీపాలు వేహించాలని ఇబ్రహీంపట్నం బి ఎస్ పి మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండల మాజీ అధ్యక్షులు చిత్రం కృష్ణ,కాంగ్రెస్ నాయకులు చెంచల ధన్ రాజ్, చెంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు



ఇబ్రహీంపట్నం,జనవరి10(ప్రజా కలం ):

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేకువజామున కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి కుటుంబసభ్యులు ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..రెండు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రైతులంతా పాడి పంటలతో వర్ధిల్లాలని వెంకటేశ్వరుడిని కోరుకున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో వైద్య సేవలు సద్వినిగం చేసుకోవాలి



గజ్వేల్:10 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రభుత్వ జిల్లా దవాఖాన లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్. అన్నపూర్ణ అన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని అన్నారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు కంటి వైద్యం, ఎముకల ఆపరేషన్,చిన్న పిల్లల వైద్య సేవలు, ప్రతి శుక్రవారం స్త్రీ నిపుణుల వైద్యం ప్రత్యేక వైద్య సేవలు (ఎన్ సి డి క్లినిక్) నిర్వహించబడునని తెలిపారు ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రి లో ఎలాంటి సమస్యలు ఉన్న మా ద్రుష్టికి తీసుకురావాలని వారు అన్నారు. వీరితోపాటు డాక్టర్. సాయి కిరణ్, డాక్టర్ మంజుల పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో

# పత్రికలు కీలకపాత్ర

- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజా కలం పత్రిక నిలవాలి
- ప్రజా కలం పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడక వెంకటేశం
- పోచంపల్లి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్



హైదరాబాద్,జనవరి 10, (ప్రజాకలం ప్రతినిధి):

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలు కీలకపాత్ర పోషించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడక వెంకటేశం,పోచంపల్లి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అన్నారు. హైదరాబాద్ కొత్తపేటలో ప్రజా కలం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడక వెంకటేశం,పోచంపల్లి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ప్రజా కలం ఎడిటర్ రామకృష్ణ, రిపోర్టర్ తడక నర్సింహా కలిసి ప్రజా కలం పత్రిక క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కలం పత్రిక ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలు ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నిరంతరం ప్రజా కలం పత్రిక కృషి చేయాలని వారు కోరారు. అనంతరం ప్రజా కలం పత్రిక ఎడిటర్ రామకృష్ణ ను తడక వెంకటేశం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజా కలం పత్రిక ఎడిటర్ రామకృష్ణ ,రిపోర్టర్ తడక నర్సింహా, భారత లవ్ కుమార్, తాటి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి సహస్రనామ పారాయణం



మల్కాజిగిరి,జనవరి10,(ప్రజా కలం ప్రతినిధి)

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.కార్యక్రఎత్తున విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు.విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్,గున్నాల సునీత యాదవ్,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్,ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ,జగదీశ్వర్ రావు,మండలి రాధాకృష్ణ యాదవ్,విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు.




# వర్గీకరణకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సంపూర్ణ మద్దతు

- వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి టీజేయు డప్పులు అందజేత
- టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు
- జర్నలిస్టు సంఘాలను అభినందించిన మందకృష్ణ మాదిగ

హైదరాబాద్,జనవరి 10, (ప్రజాకలం ప్రతినిధి):

వేల గొంతులు లక్ష డప్పులు ఫిబ్రవరి 7 న జరిగే కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు అయ్యారు. ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ డబ్బులు మందకృష్ణ మాదిగ కు బహూకరించారు. అనంతరం టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి జరిగే పోరాటంలో అప్పటినుండి ఇప్పటివరకు మందకృష్ణ చేసే పోరాటానికి వెంబడి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఉందని కప్పర ప్రసాద్ రావు అన్నారు.

ఇప్పటికైనా సుప్రీంకోర్టులో ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ చేసే పోరాటానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వెంబడి ఉంటూ ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటం కోసం వేము సైతం కార్యక్రమంలో పాల్గొంటామని సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

ఐ.ఎఫ్ డబ్ల్యూ.జె. జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్, జాతీయ నాయకులు లక్ష్మణ్ , ఎండబ్ల్యూ జె అధ్యక్షులు అశోక్ , మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, టీజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బాబురావు, కార్యదర్శి కనకా రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి అశోక్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి, మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, నాయకులు సాగర్, సత్యం, బాలచంద్రం, నాగరాజు, శ్రీను, శేఖర్, మహేష్, ఎల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు.






## రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం-జన్యావుల రామకృష్ణ

కాంటోన్మెంట్ జనవరి 10 ప్రజాకలం ప్రతినిధి

కాంటోన్మెంట్ నియోజకవర్గంలో బీజేపీ రోజు రోజుకు పుంజుకుంటుందని బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ స్పష్టం చేశారు.నియోజికవర్గం లోని ఎనిమిది వార్డులకు నూతనంగా అధ్యక్షులను నియమించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపిన,ఆయన భవిష్యత్తు పై దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఆశా భావం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ లో నియోజిక వర్గంలోని ఎనిమిది వార్డుల్లో గడప గడప బీజేపీ కార్యక్రమం చెప్పట్టాలని,బీజేపీ ని ప్రజలకు మరింత దగ్గరగా తీసుకువెళ్లాలని సాచించారు. నేతలు అందరు కలసిగట్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యల పరిస్కారం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నూతన వార్డ్ అధ్యక్షులు పాల్గొన్నారు. బీజేపీ నూతన వార్డ్ అధ్యక్షులు వివరాలు ఒకటో వార్డు అధ్యక్షుడిగా జైపాల్ రాకేష్,రెండో వార్డు మండుల శ్రావణ్,మూడో వార్డు ఐతా అరుణ్,నాలుగో వార్డు సచిన్ ఖంకే,ఐదో వార్డు బల్దా సంతోష్ కుమార్,ఆరో వార్డు ప్రతీక్ లోధా,ఏడో వార్డు బీసీ పవన్ కుమార్,ఎనిమిడో వార్డు పింజర ప్రవీణ్,తొమ్మిడో వార్డు బన్సిలాల్ జితేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో మాజీ సైనికులకు పెరుగుతున్న ప్రాముఖ్యత

మల్కాజిగిరి,జనవరి10,(ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం లో మాజీ సైనికులకు ప్రాముఖ్యత పెరుగుతుందని మాజీ సైనికుడు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు మాజీ సైనికుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ లతోపాటు ఎన్నికలో ఎన్నికైన వారిని ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి లు అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో మాజీ సైనికులకు ప్రాముఖ్యత లేదని, పట్టించుకోలేదన్నారు. నేడు సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా మాజీ సైనికుడు గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు.మాజీ సైనికుడు అధ్యక్షుడిగా గెలవడం,మాజీ సైనికుడికి పార్టీ లో సంయుక్త కార్యదర్శి గా పదవి ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ సైనికులకు పెరుగుతున్న ప్రాముఖ్యత నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవీన్,అయేషా,తబూస్సం, అదనపు కార్యదర్శి భూక్యా, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,నీరజ,వంశీధర్, యామిని,రాజేశ్వర్, కోశాధికారి కైలాసం లు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

మల్కాజిగిరి,జనవరి10,(ప్రజా కలం ప్రతినిధి)

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నాచారం ఎచ్ ఏం టీ నగర్ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



ఉత్తరం ద్వారం దర్శనం చేసుకుని ప్రత్యేక పూజకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,చంద్రమౌళి,హన్మంత్ బిరాదర్,శ్రీధర్ రెడ్డి,రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,గందమల్ల గోపి శ్రీనివాస్ యాదవ్,శ్రీధర్ రెడ్డి,సురేందర్,రమేష్, క్రాంతికుమార్,వోరా నర్సింహారెడ్డి,నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు,మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి లో ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి,జనవరి10,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి సినిపోలీస్ దగ్గర జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విచ్చేసి కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమంను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు బికే శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్,లక్ష్మీకాంత్ రెడ్డి,కన్నా,రాందాస్ సంతోష్ ముదిరాజ్,శోభన్ ముదిరాజ్,యాదగిరి,శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్,సత్యమూర్తి,బ్రమయ్య,సత్యనారాయణ, రామ్ చందర్ కన్నెమల్ల నాగరాజు, పిట్టల నాగరాజు, ఆగమయ్య బాలరాజు యాదవ్,వీవీ సత్యనారాయణ,బల్ రాజ్ యాదవ్,అగమయ్యా,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com